

యుఎన్‌లో ఉక్రెయిన్ తీర్మానంపై..

## రష్యా పక్షాన నిలిచిన అమెరికా

ఐక్యరాజ్యసమితి : ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఉక్రెయిన్ ప్రవేశపెట్టిన తీర్మానంపై అమెరికా రష్యా పక్షాన నిలిచింది. గతంలో ఉక్రెయిన్‌కు మద్దతుగా రష్యాను ఖండించే తీర్మానాలకు ఓటు వేసిన అమెరికా.. అధ్యక్షులు ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీల మధ్య తీవ్రస్థాయి మాటల యుద్ధం నెలకొనడంతో తన వైఖరిని మార్చుకుంది. 193 సభ్యులతో కూడిన యుఎన్ జనరల్ అసెంబ్లీలో ఉక్రెయిన్ దాని యూరో పియన్ మిత్రదేశాలు ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానానికి సోమవారం రాత్రి ఓటింగ్ జరిగింది. జర్మనీ, యుకె, ఫ్రాన్స్, జి7 (అమెరికా మినహా) వంటి ప్రధాన యూరోపియన్ దేశాలతో సహా 93 దేశాలు అనుకూలంగా ఓటు వేశాయి. రష్యా, అమెరికా, ఇజ్రాయిల్, బెలారస్, ఉత్తరకొరియా, సూడాన్ మరియు హంగేరీతో సహా 18 దేశాలు ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు వేశాయి. భారత్, చైనా, మరియు బ్రెజిల్ సహా 65 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. తమ భూభాగం నుండి రష్యా బలగాలు తక్షణమే వైదొలగాలని కోరుతూ ఉక్రెయిన్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన సంగతి తెలిసిందే.



- లైఫ్ సైన్సెస్ రంగంలో గణనీయమైన ప్రగతి
- బయో ఏషియా సదస్సుతలో సిఎం రేవంత్ రెడ్డి

## ట్రిలియన్ డాలర్ల ఆర్థికశక్తిగా తెలంగాణ

3వ పేజీలో...

## హైదరాబాద్‌లో డేంజర్ బెల్స్



- గాలిలో తగ్గుతున్న నాణ్యత ప్రమాణాలు
- 24న ఏకంగా 431 ఏక్యూఐ నమోదు
- సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణం

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి,ఫిబ్రవరి25 : హైదరాబాద్ డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. ఇప్పటికే దేశ రాజధాని ఢిల్లీలో వాయుకాలుష్యంతో.. పరిస్థితి ఆందోళనకరంగా మారగా.. ఇప్పుడు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలోనూ ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. ముఖ్యంగా.. సనత్‌నగర్‌లో పరిస్థితులు మరీ దారుణంగా మారాయి. సనత్‌నగర్‌లోని ఎయిర్ క్వాలిటీ ప్రమాదకర స్థాయికి చేరుకుంది. సోమవారం (ఫిబ్రవరి 24న) రోజున ఏకంగా 431 ఏక్యూఐ నమోదైంది. సోమవారం మధ్యాహ్నం 3.05 గంటల ప్రాంతంలో ఈ వ్యాల్యూ నమోదైనట్టు పేర్కొన్న టీటీపీసీబీ అధికారులు.. క్రమంగా ఈ లెవెల్స్ తగ్గుతూ వచ్చినట్టు తెలిపారు.

2వ పేజీలో...



2వ పేజీలో...

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చట్టం తేబోతున్నాం అని, వర్గీకరణలో ఎవరి వాట వాళ్లకు అందుతుందని మంత్రి దామోదర రాజనర్సింహ తెలిపారు. సుప్రీంకోర్టు కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే సభలో అమలుకు నిర్ణయం తీసుకోవడం మాములు విషయం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశంసించారు.

- అమరుల కుటుంబాల కాళ్లు కడిగిన మంత్రి
- కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల అందజేత
- ఎస్సీ వర్గీకరణకు త్వరలో చట్టబద్ధత
- మాదిగ అమరుల కృతజ్ఞత సభలో మంత్రి దామోదర

## ఎస్సీ హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం చేశాం



## రేవంత్ నీరో చక్రవర్తే..

### బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: సీఎం రేవంత్ నీరో చక్రవర్తి తరహాలో వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో స్టేషన్ ఘన్‌పూర్‌కు చెందిన మాజీ జడ్పిటీసీ కీర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నేత మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కేటీఆర్ గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. అధికార కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టి.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో హస్తం నేతలు, కార్యకర్తలు చేరుతున్నారంటే రేవంత్ ప్రభుత్వం పతనానికి సంకేతం అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే 35 సార్లు ఢిల్లీ వెళ్లి చేసిందేమిటీ..? తాజాగా ఇవాళ 36వ సారి ఢిల్లీకి వెళ్లిండు.. ఇప్పుడు పీకేదేంటి..? అని కేటీఆర్ ప్రశ్నించారు. 15 నెలల కాలంలోనే అధికార పార్టీని వదిలిపెట్టి బీఆర్ఎస్‌లో చేరుతున్నారంటే..



- ప్రమాదవశాత్తు ఘటనలపై విమర్శలు తగవు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో ప్రమాదం చోటు చేసుకుని మూడు రోజులు గడుస్తుంది. టన్నెల్‌లో గల్లంతైన ఎనిమిది మంది ఆచూకీపై ఇంకా స్పష్టత లేదు. రెస్క్యూ టీమ్స్ పలుమార్లు టన్నెల్‌లోకి వెళ్లి ముందుకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో తిరిగి వచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రెస్క్యూ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. టన్నెల్‌లో చిక్కుకున్న వారిని క్షేమంగా తిరిగి తీసుకురావడానికి సర్వ శక్తులా ప్రయత్నిస్తున్నామని పేర్కొన్నారు. దేశంలో అత్యంత నిపుణులైన 10 ఏజెన్సీలు ఈ రెస్క్యూలో పనిచేస్తున్నాయి.. ఇండియన్ ఆర్మీ, ఇండియన్ నేవీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, జియాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, నేషనల్ రిమోట్ సెన్సింగ్ అన్నీ కలిసి పనిచేస్తున్నాయని మంత్రి ఉత్తమ్ తెలిపారు. ముఖ్యమంత్రి కూడా ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ప్రమాదం జరిగిన వెంటనే వేగంగా స్పందించామని మంత్రి పేర్కొ?న్నారు. ఇలాంటి ప్రమాదాల్లో రెస్క్యూ ఆపరేషన్స్ చేసే అనుభవం ఉన్న వాళ్ళను కూడా ఆహ్వానిస్తున్నాం..

2వ పేజీలో...

## గల్లంతైన వారి రక్షణకు చర్యలు

## దమ్ము ఉంటే రుజువు చేస్తారా

- తెలంగాణకు ఎక్కడ అడ్డుపడ్డానో రుజువు చేయగలవా
- సిఎం వ్యాఖ్యలపై మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి25: రేవంత్ రెడ్డికి దమ్ము ఉంటే తాను ఎప్పుడు ఎక్కడ తెలంగాణకు అడ్డుపడ్డానో రుజువు చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పదవుల కోసం పార్టీలు మారి కాళ్లు పట్టుకొనే వాడిని తాను కాదని తేల్చిచెప్పారు. ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు.

## సీఎం రేవంత్ రెడికి బీజేపీ ఎంపీ సవాల్

## ఎమ్మెల్సీల్లో ఓడిపోతే రాజీనామా చేస్తారా

### ఈ ఎన్నికలను రెఫరెండంగా తీసుకుంటారా రఘునందన్ రావు



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి25: ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోతే రాజీనామా కు రేవంత్ రెడ్డి సిద్ధమా అని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. పనిచేశా.. ఓటు వేయమంటున్న సీఎం రేవంత్ రెడ్డి ఈ ఎన్నికలను తన పాలనకు రెఫరెండంగా తీసుకుంటారా అని ప్రశ్నిం చారు. మంగళవారం రఘునందన్ రావు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలతో తమ ప్రభుత్వానికి వచ్చేది లేదు.. పోయేది లేదు అంటున్న కాంగ్రెస్ నేతలు ఎందుకు పోటీ చేస్తున్నారని నిలదీశారు.

2వ పేజీలో...

- 27న జరిగే మ్యాచ్ లోనూ కాంగ్రెస్ ను ఓడిస్తాం
- 2 లక్షల ఉద్యోగాలపై ప్రకటన చేస్తారని యువత ఆశించింది
- కేంద్ర మంత్రి బండి సంజయ్



## మాది ఇండియా టీం.. కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం

కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: మొన్న జరిగిన ఇండియా పాకిస్తాన్ ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్ లో ఇండియా గెలిచింది. బీజేపీది ఇండియా జట్టు. పాకిస్తాన్ గెలిస్తే సంబురాలు చేసుకునే ఎంఐఎంతో అంటకాగుతున్న కాంగ్రెస్ ది పాకిస్తాన్ జట్టు. ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల మ్యాచ్ లోనూ గెలుపు బీజేపీదే. పాకిస్తాన్ ను చిత్తు చేసి తీరుతాం" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ 14 నెలల పాలన బాగుందని విర్రవీగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలను రెఫరెండంగా తీసుకునేందుకు సిద్ధమా? అని సవాల్ విసిరారు.

## ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..



### మార్చి 1 నుంచే కొత్త రేషన్‌కార్డులు

### లక్ష కార్డులు పంపిణీ చేయనున్న అధికారులు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్తను అందించింది. గత పదేళ్లకు పైగా అన్ని అర్హతలు ఉన్న తెల్లరేషన్‌కార్డు లేకపోవడంతో అనేక మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇస్తామని హామీ ఇచ్చింది.

2వ పేజీలో...

రింగురోడ్డు టోల్ గేట్ కుంభకోణంలో రేవంత్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని రఘునందన్ రావు ప్రశ్నించారు. అంతకుముందు సిద్దిపేట కొండా భూదేవి గార్డెన్‌లో కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ... బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలుపును ఎవరూ ఆపలేరని జోస్యం చెప్పారు. ఇద్దరు బీజేపీ అభ్యర్థులు మొదటి ప్రాధాన్యత ఓటుతోనే గెలుస్తారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ధీమా వ్యక్తం చేశారు. మిగతా పార్లమెంట్‌లలో కంటే మెదక్ పార్లమెంట్ పరిధిలో ఎక్కువ ఓట్లు సాధిస్తామని అన్నారు. గతంలో గెలిచిన నాయకులు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పంచన చేరారు, కానీ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయలేదని మండిపడ్డారు. ఇతర పార్టీలో నాయకులను కొన్నట్లుగా బీజేపీ పార్టీ నాయకులను కొనలేరని మెదక్ ఎంపీ రఘునందన్ రావు స్పష్టం చేశారు. 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ పీఠాన్ని బీజేపీ కైవసం చేసుకుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు ఉద్ఘాటించారు. బీసీలలో ముస్లింలను రేవంత్ రెడ్డి కలిపారని ఆరోపించారు. నూటికి 55శాతం బీసీలు ఉంటే వారికి ఉన్న వాటా ప్రకారం మంత్రి పదవులు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎప్పుడు కూడా బీసీని ఎందుకు సీఎం చేయలేదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు నిలదీశారు. కేంద్రమంత్రి పదవుల్లో బీసీలకు మోదీ పెద్దపీట వేశారని చెప్పారు. ఒక్క మైనార్టీకి కూడా కాంగ్రెస్ మంత్రి పదవి ఇవ్వలేదని అన్నారు. తనకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇద్దరు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికలు నిర్వహించే ధైర్యం లేదని చెప్పారు. స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే ముందుగా ధామాషా ప్రకారం బీసీ రిజర్వేషన్లు నిర్ణయించాలని రఘునందన్ రావు డిమాండ్ చేశారు. నిరుద్యోగులను కాంగ్రెస్ మోసం చేసిందని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి నిన్నటి సభలో బీజేపీ గెలుస్తుందని చెప్పకనే చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 14నెలల్లోనే ప్రజల విశ్వాసాలను కోల్పోయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి అన్నివర్గాల ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. తన కోసం మూడు రోజులు కష్టపడితే తాను ఆరేళ్లు మీ కోసం కష్టపడతా నిరుద్యోగులకు అండగా ఉంటానని మాటిచ్చారు. ఎమ్మెల్సీ జీతం నుంచి వచ్చే డబ్బులను పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి హామీ ఇచ్చారు.



101 నుంచి 200 మధ్య ఉంటే కాస్త అనారోగ్యకరమని, 200 నుంచి 300 వరకు ఉంటే పూర్ క్వాలిటీ అని, 301 నుంచి 400 వరకు ఉంటే వెరీ పూర్ క్వాలిటీ అని పేర్కొన్నారు. ఇక.. 401 నుంచి 500 వరకు ఉంటే మాత్రం అది అత్యంత ప్రమాదకర స్థాయి అని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో.. సోమవారం సనత్నగర్లో 431 ఏక్యూఐ నమోదు కావటం కాస్త ఆందోళన కలిగించే అంశంగా అధికారులు పేర్కొన్నారు. గతేడాది.. నవంబర్ 25వ తేదీన సనత్నగర్లో 298, డిసెంబర్లో 229, జనవరిలో 171 ఏక్యూఐ నమోదైంది. అయితే.. సనత్ నగర్ ఇండస్ట్రియల్ ప్రాంతం కావడంతో అక్కడ సాధారణంగానే అసాధారణ వ్యాల్యూస్ నమోదవుతుంటాయని అధికారులు తెలిపారు. అయితే.. ఎప్పుడూ లేనంతగా సోమవారం రోజున ప్రమాదకర స్థాయిలో వ్యాల్యూస్ నమోదు కావడం ఆందోళన కలిగిస్తోంది. ఇదిలా ఉంటే.. హైదరాబాద్లోని సనత్ నగర్లో ఎయిర్ క్వాలిటీ లెక్కించే మీటర్ పక్కన.. రెండు కంపెనీలకు చెందిన జనరేటర్లు ఉన్నాయని టీజీ పీసీబీ సీనియర్ శాస్త్రవేత్త ప్రసాద్ తెలిపారు. ఒక్కోసారి గాలి ఎక్కువ వీచినప్పుడు ఎయిర్ క్వాలిటీ లెవల్స్ పడిపోతుంటాయని చెప్పుకొచ్చారు. జనరేటర్ల కారణంగానే సోమవారం మధ్యాహ్నం 431 ఏక్యూఐ నమోదై ఉండొచ్చని.. దానికి భయపడాల్సిన అవసరం లేదని చెప్పుకొచ్చారు. కాగా.. సనత్నగర్లో ఉన్న మీటర్ను అక్కడి నుంచి మారుస్తామని ప్రసాద్ తెలిపారు.

# మాది ఇండియా టీం.. కాంగ్రెస్ ది పాకిస్తాన్ టీం



తెలంగాణసహా ఏ గ్రామానికి, ఏ మున్సిపాలిటీ, కార్పొరేషన్ కు కేంద్రం ఎన్ని నిధులిచ్చింది? రాష్ట్రం ఎంత ఖర్చు చేసిందనే వివరాలపై లెక్కా పత్రంతో సహా బహిరంగంగా చర్చించేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. తాము గతంలోనే సవాల్ చేస్తే సీఎం తోకముడిచిన విషయాన్ని గుర్తు చేశారు. ఈరోజు ఉదయం కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు పాయల శంకర్, కాటేపల్లి వెంకటరమణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల

**మొదటిపేజీ తరువాయి...**

రామచంద్రారెడ్డి, మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె.సంగప్పలతో కలిసి బండి సంజయ్ మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుపడుతూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టులో పిటిషన్ వేసి సీబీఐ విచారణ జరిపించాలని కోరితే ప్రభుత్వం ఒప్పుకోని విషయం నిజం కాదా?. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాతే ప్రభాకర్ రావు, శ్రవణ్ విదేశాలకు పారిపోయారు. మీరు వాళ్లను అరెస్ట్ చేయకుండా పారిపోయేలా చేసిందే కాంగ్రెస్. మీరు విదేశాలకు పంపిస్తే...మేం పట్టుకురావాలా? కేసీఆర్ చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని పోలీసులు చెప్పిన తరువాత కూడా ఆయనకు కనీసం నోటీసు కూడా ఎందుకియ్యలే?.నన్ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుండి తప్పించి బీసీలకు అన్యాయం చేశారనడం అబద్ధం. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా, కేంద్ర మంత్రిగా ప్రమోషన్ ఇచ్చింది.కాంగ్రెస్ పాలన బాగుందని విర్రవీగుతున్న సీఎంకు సవాల్ చేస్తున్నా...మీ 14 నెలల పాలనపై ఎమ్మెల్సీ ఎన్నికలే రెఫరెండంగా తీసుకుందామా అని సవాల్ విసిరారు.

# హక్కుల కోసం సుదీర్ఘ పోరాటం చేశాం

**మొదటిపేజీ తరువాయి...**

మార్చి 3న రవీంద్ర భారతిలో మాదిగల కృతజ్ఞత సభ ఉంటుందని మంత్రి దామోదర తెలిపారు. బేగంపేటలోని హోటల్ హరిత ప్లాజాలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ఈ సభకు మంత్రి దామోదర, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, ఎమ్మెల్యే వీరేశం హాజరయ్యారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైన వారికి మంత్రి దామోదర రాజనర్సింహ నివాళులు అర్పించారు. వర్గీకరణలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబ సభ్యుల కాళ్లను మంత్రి కడిగారు. ఉద్యమంలో అమరులైన వారి కుటుంబాలకు ఐదు లక్షల ఆర్థిక సాయం అందించనున్న తెలిపారు. మంత్రి దామోదర మాట్లాడుతూ? 'వర్గీకరణ ఉద్యమం అసహనం, అభద్రతల నుండి వచ్చింది. పోరాటం ఎవరికి వ్యతిరేకం కాదు . వర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించిన వారి త్యాగం జాతికి కనువిప్పు. ఉప కులాల అందరికీ న్యాయం జరగాలి. సుప్రీంకోర్టు కోర్టు తీర్పు ఇచ్చిన వెంటనే సభలో అమలుకు నిర్ణయం తీసుకోవడం మాములు విషయం కాదు. ఆ నిబద్ధత సీఎం రేవంత్ రెడ్డికి ఉంది. ఎవరు ఎన్ని వంకలు పెట్టినా.. ఏక సభ కమిషన్ అద్భుతమైన నివేదిక ఇచ్చింది. 52 లక్షల జనాభా ఉంటే.. 33 కులాలు ముట్టుకోలేదు. త్వరలోనే వర్గీకరణ చట్టం తేబోతున్నాం. వర్గీకరణలో ఎవరి వాట వాళ్ళకు అందుతుంది. అందుకు రేవంత్ ప్రభుత్వం కట్టుబడి ఉంది. అబద్ధాలు, మోసం ఎక్కువ కాలం పని చేయవని అన్నారు.



అమరవీరుల వల్లనే మాదిగల వర్గీకరణ సాధ్యమైందని మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి అందరం అండగా ఉండాలన్నారు. 30 ఏండ్లుగా ఎదురుచూస్తున్న వారి కల నిజం అవుతుందని, అమరవీరుల స్మారకం ఏర్పాటు చేయాలని మోత్కుపల్లి చెప్పుకొచ్చారు. మాదిగ, అనుబంధ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సంస్మరణ సభ జరిగింది. కాలే యాదయ్య, తోట లక్ష్మీ కాంతారావు, డాక్టర్ ఏ చంద్రశేఖర్, మాజీ శాసనసభ్యులు సంపత్ కుమార్, మాజీ ఎంపీ పసునూరు దయాకర్ సహా మాదిగ, మాదిగ అనుబంధ కులాల ముఖ్య నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# గల్లంతైన వారి రక్షణకు చర్యలు

**మొదటిపేజీ తరువాయి...**

మేము ఇంత చేస్తుంటే.. కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి దుయ్యబట్టారు. కాళేశ్వరంలో ఏడుగురు చనిపోతే మేము మాట్లాడలేదు.. శ్రీశైలం పవర్ ప్లాంట్ లో కూడా ఎనిమిది మంది చనిపోతే కూడా ఏనాడు మాట్లాడలేదని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగిన ప్రమాదం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు. దేశంలోనే గొప్ప ప్రాజెక్టు ఇది.. 45 కి.మీలలో 30 కి.మీ పూర్తి అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ప్రతిపక్షాలు మినిమం సెన్స్ లేకుండా మాట్లాడుతున్నాయి.. ప్రాజెక్ట్ పూర్తి ఐతే నల్గొండ జిల్లాలో లక్షల ఎకరాలకు నీరు అందుతుంది.. ఫ్లోరైడ్ బాధ తొలుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో 10 ఏళ్ల పాటు ప్రాజెక్ట్ పనులు నిలిపివేశారని మంత్రి ఆరోపించారు. మరోవైపు.. టన్నెల్‌లో చిక్కుకున్న వారి ప్రాణాలు కాపాడటానికి సర్వ



శక్తులా కృషి చేస్తున్నాం.. ప్రమాదం జరిగిన స్థలంలో నీరు లీక్ అవుతోంది.. నీటి ఉధృతి కూడా పెరిగిందని రెస్క్యూ టీమ్స్ చెప్తున్నాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు.

# ఎన్నోఏళ్ల కల నెరవేరబోతున్న వేళ..



ఆ హామీ మేరకు మార్చి ఒకటి నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు రేవంత్ రెడ్డి సర్కార్ ప్రకటించింది. మార్చి ఒకటిన ఒకే రోజు లక్ష కార్డులు జారీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ మేరకు హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాల్లో లక్ష కార్డులను అధికారులు పంపిణీ చేయనున్నారు. కొత్త జిల్లాల ప్రకారం.. హైదరాబాద్- 285, వికారాబాద్ జిల్లా- 22 వేలు, నాగర్‌కర్నూల్ జిల్లా- 15 వేలు, నారాయణపేట జిల్లా- 12 వేలు, వనపర్తి జిల్లా- 6 వేలు, మహబూబ్‌నగర్ జిల్లా- 13 వేలు, గద్వాల్

**మొదటిపేజీ తరువాయి...**

జిల్లా- 13 వేలు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా- 6 వేలు, రంగారెడ్డి జిల్లా- 24 వేలు చొప్పున లక్ష కార్డులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మార్చి 8 తర్వాత అన్ని జిల్లాల్లో పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. కాగా, 2014 నుంచి తెలంగాణలో నూతన రేషన్ కార్డులు జారీ చేయలేదు. ఈ పదేళ్లలో లక్షల మంది వివాహాలు చేసుకుని వేరుకాపురాలు పెట్టారు. ప్రభుత్వ పథకాలు ఏమైనా అందాలంటే రేషన్ కార్డులు కీలకం. కార్డులు లేక అనేక మంది సంక్షేమ పథకాలను కోల్పోయిన సందర్భాలూ అనేకం ఉన్నాయి. ఈ సమస్యను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజలకు నూతన కార్డులు జారీ చేస్తున్నట్లు తీపి కబురు చెప్పింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది జనవరి 26న కూడా 16,900 కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేశారు. మరోసారి ఈ ప్రక్రియ చేపట్టి మరికొన్ని కుటుంబాలకు లబ్ధి చేకూర్చేందుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ప్రజాపాలన, గ్రామ సభల్లో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు.. తాజాగా మీ సేవా కేంద్రాల ద్వారా కూడా అప్లికేషన్లు తీసుకుంటున్నారు. వాటిని పరిశీలించిన అనంతరం అర్హులకు నూతన కార్డులను మంజూరు చేయనున్నారు.

# దమ్ము ఉంటే రుజువు చేస్తారా

**మొదటిపేజీ తరువాయి...**

ఇచ్చిన హామీలను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం రేవంత్ చేతిలో ఉంది.. ఆయన ఎలాంటి విచారణ చేస్తారో చేసి తమకు అప్పగించాలని కిషన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా విమర్శలు చేయడం వల్లనే తాను గట్టిగా సమాధానం ఇవ్వాల్సి వస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఏనాడూ పదవుల కోసం పాకులాడలేదని స్పష్టం చేశారు. దేశం మీద భక్తితో, జెండా మీద గౌరవంతో బీజేపీలో మాములు కార్యకర్తగా వచ్చి ఈ స్థాయికి వచ్చానని అన్నారు. కేంద్రమంత్రి హోదాలో ఉన్న తనను పట్టుకొని తెలంగాణకు అడ్డుపడ్డ వ్యక్తి అంటూ మాట్లాడటం రేవంత్ దిగజారుడు తనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఇలాంటి వ్యాఖ్యలు సరికాదన్నారు.



# రైతు పొలంలో నోట్ల కట్టాలు..?



నల్లగొండ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి25: రోజుమాదిరిగానే పొలంలోకి వెళ్లిన రైతు ఒక్కసారిగా అక్కడ నోట్ల కట్టలు ప్రత్యక్షమవ్వటంతో ఒక్కసారి షాక్‌కు గురయ్యాడు. ఇన్నీ రోజులు పడ్డ కష్టాలు ఈ డబ్బులతో తీరిపోతాయని ఆశపడ్డాడు.. కానీ చివరకు అవి అసలు నోట్లు కాదు.. నకిలీ నోట్లని తేలడంలో ఆ రైతు ఆశలు కాస్త ఆవిరయ్యాయి. ఈ ఘటన నల్గొండ జిల్లా దామరచర్ల మండలం పొత్తలపాలెం వద్ద చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. గ్రామానికి చెందిన ఓ రైతు మంగళవారం ఉదయం తన పంట పొలానికి బయల్దేరాడు. నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డు వెంట తన దాయాది పొలంలోసుమారు 40 వరకు రూ.500 నోట్ల కట్టలు పేర్చి ఉన్న సంచిని గుర్తించాడు. అందులో ఉన్న డబ్బును మరో రైతుతో కలిసి పరిశీలించి చూడగా.. అవి నకిలీ నోట్లను తేలింది. విషయం పోలీసుల వరకూ వెళ్లడంతో మిర్యాలగూడ గ్రామీణ సీఐ ఘటనా స్థలానికి చేరుకున్నాడు. పొలంలోని రూ. 500 నోట్ల కట్టలను స్వాధీనం చేసుకున్నారు. ఆ ఫేక్ కరెన్సీపై 'చిల్డ్రన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా' అని ముద్రించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అవన్నీ ఫేక్ కరెన్సీ అని పోలీసులు వెల్లడించారు. అసలు ఈ నోట్లు అక్కడికి ఎలా వచ్చాయనే కోణంలో పోలీసులు విచారణ వేగవంతం చేశారు. విచారణ తర్వాత వాటిని అక్కడ ఎవరు పడేశారు? ఎందుకు వినియోగిస్తున్నారనే విషయాలు తెలుతాయని పోలీసులు తెలిపారు.

# రేవంత్ నీరో చక్రవర్తే..

**మొదటిపేజీ తరువాయి...**

ఆ పార్టీ పాలన ఏంటో అర్థమవుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజలకు విసుగు వచ్చిందన్నారు. రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్‌లోనూ పట్నం నరేందర్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ నేతలు టీఆర్ఎస్‌లో చేరారు. 15 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ అంటే ప్రజలకు కోపం వస్తుందని కేటీఆర్ తెలిపారు.గత 48 గంటల్లో రాష్ట్రంలో ఏడుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఇంకో దిక్కు ఎస్ఎల్బీసీ వద్ద ప్రమాదం జరిగి 8 మంది కార్మికులు సొరంగంలో ఇరుక్కుపోయారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నాడు. ఆ ఎన్నికతో గవర్నమెంట్ మారేది లేదు.. ప్రభుత్వం తలకిందులు అయ్యేది లేదు. కానీ దాని కోసం హెలికాప్టర్‌లో పోయి మాట్లాడుతున్నాడని కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతు ఆత్మహత్యలు, కార్మికులు ఇరుక్కుపోతే సోయి లేకుండా గాల్లో చక్కర్లు కొడతున్నాడు సీఎం రేవంత్ రెడ్డి. తాజాగా 36వ సారి ఢిల్లీకి పోయిండు. ఏం పీకారు ఢిల్లీకి వెళ్లి. కనీసం మంత్రివర్గ విస్తరణ కూడా చేసుకోలేకపోతున్నాడు. రాష్ట్రానికి హోం మంత్రి, విద్యాశాఖ మంత్రి, సంక్షేమ శాఖ మంత్రి లేదు. మంత్రులను నియమించుకోలేని అసమర్థ సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్‌ను, ఆయన ఆనవాళ్లను మాయం చేస్తా అంటుండు. తెల్లారిలేస్తే కేసీఆర్ జపం చేయని రోజు ఉండదు. నిద్రలో కూడా కేసీఆరే యాదికి వస్తున్నట్లుంది. వాస్తవం ఏందంటే.. రేవంత్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికలకు ముందు దగ్గరి దోస్తులకు ఇలా చెప్పుకున్నడంట.. మనం గెలుస్తలేం.. ప్రతిపక్షంలో ఉండి గట్టిగా కొట్లాడాలి.. కేసీఆర్ ఉన్నన్ని రోజుల గెలువం అని చెప్పుకున్నడట. కానీ ప్రజలు లక్కీలాటరీలో ఆయనను గెలిపించారని కేటీఆర్ తెలిపారు.

జనాభాకు సగంగా ఉండడం విశేషం. దేశవిదేశాల నుంచి కూడా కోట్లాది సంఖ్యలో భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, కేంద్రమంత్రులు, సిఎ యోగి ఆదిత్యనాథ్, ఎపి మంత్రులు పవన్ కళ్యాణ్, లోకేష్ దంపతులు ఇలా ఒక్కరేమిటి ఎందరో విఐపిలు పుణ్యస్నానాలు ఆచరించారు. స్వల్ప ఘటనలు మినహా ఓ రకంగా కుంభమేళా అద్భుతంగా సాగిందనే చెప్పాలి. మౌని అమావాస్య రోజు జరిగిన తొక్కిసలాట ఒక్కటే కొంత ఆందోళనకు గురిచేసింది. రెండుమూడు చిన్నచిన్న ఘటనలు..అంటే స్వల్ప అగ్నిప్రమాదాల్లాంటివి జరిగాయి. ఇవి మినహా అంతా ప్రశాంతంగా ముగిసింది. ఇందుకు యూపి ప్రభుత్వాన్ని అభినందిం చాల్సిందే. దాదాపు రెండేళ్ల ముందునుంచే ఈ మహాఘట్టం కోసం ఏర్పాట్లు మొదలయ్యాయంటే .. ఎంతగా జాగ్రత్తలు తీసుకున్నారో అర్థం చేసుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహాకుంభమేళా ఇక చివరిదశకు చేరింది. ఇవరాత్రి పర్వదిన స్నానాలతో ఈ మహాకుంభమేళా ముగియనుంది. ఈ నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు ప్రయాగ్‌రాజ్‌కు తరలివెళ్తున్నారు. చివరి అమృత్ స్నానం కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని యూపీ సర్కార్ అంచనా వేస్తోంది. అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగానే ప్రయాగ్‌రాజ్‌లో ట్రాఫిక్ ఆంక్షలు విధించింది. భద్రతా ఏర్పాట్లు మరింత పటిష్టం చేశారు. భక్తుల స్నానాలకు ఇబ్బందులు లేకుండా తొక్కిసలాటకు అవకాశం లేకుండా గట్టి ఏర్పాట్లు చేశారు. మంగళవారం సాయంత్రం నుంచి కుంభమేళా ప్రాంతాన్ని 'నో వెహికల్ జోన్' గా అధికారులు ప్రకటించారు. ప్రయాగ్‌రాజ్ మొత్తం ఆంక్షలు అమల్లో ఉంటాయని వెల్లడించారు. అత్యవసర, నిత్యావసర సర్వీసులకు చెందిన వాహనాలను మాత్రమే అనుమతించనున్నట్లు ప్రకటించారు. యాత్రికులంతా ఈ మార్గదర్శకాలను పాటించాలని, అధికారులకు సహకరించాలని ప్రభుత్వం కోరింది.చివరి రోజు అమృత స్నానాల కోసం కోటి మందికిపైగా భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రాంతంలో రద్దీని నియంత్రించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లక్నో, ప్రతాప్‌గఢ్ వైపు నుంచి వచ్చే యాత్రికుల కోసం ఫాఫామౌ ఘాట్‌ను నియమించారు. రేవాన్, బందా, చిత్రకూట్, మిర్జాపూర్ వైపు నుంచి వచ్చే వారికోసం ఆరైల్ ఘాట్‌ను రిజర్వ్ చేశారు. కౌశాంబి నుంచి వచ్చే భక్తుల కోసం సంగం ఘాట్‌ను కేటాయించారు. మరోవైపు ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లే అన్ని ప్రధాన రహదారుల్లో పోలీసులు భారీగా మోహరించారు. వాహనాలు సాఫీగా ముందుకు సాగేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే.. 40 పోలీసు బృందాలు మోటార్‌బైక్‌లపై ఆయా మార్గాల్లో మోహరించారు. ప్రయాగ్‌రాజ్‌ను కలిపే ఏడు ప్రధాన రహదారుల్లో అదనపు డైరెక్టర్ జనరల్, ఇన్‌స్పెక్టర్ జనరల్ స్థాయి అధికారులు విధుల్లో ఉండనున్నారు. కాగా, పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియనుంది. దాదాపు 45 రోజుల పాటు సాగే ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివస్తున్నారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం లో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 64 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమంలో స్నానాలు ఆచరించినట్లు యూపీ సర్కార్ ప్రకటించింది. ఇక చివరి రోజు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఇదే సమయంలో గిన్నిస్ రికార్డు లక్ష్యంగా పారిశుధ్య కార్మికులు కుంభమేళా ప్రాంతంలో క్లీన్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 15,000 మంది పారిశుధ్య కార్మికులు ఇక్కడ నాలుగు జోన్లలో క్లీన్ డ్రైవ్ నిర్వహించారు. ఇందులో భాగంగా చీపురుపట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ప్రతినిధులు, ప్రయాగ్‌రాజ్ మేయర్ గణేశ్ కేసర్వాని, మహాకుంభ్ ప్రత్యేక ఈవో ఆకాంక్ష రాణా పర్యవేక్షించారు. ఈ రికార్డుకు సంబంధించిన వివరాలను మూడు రోజుల్లో వెల్లడించనున్నట్లు గిన్నిస్ రికార్డు ప్రతినిధులు తెలిపారు. 2019లో ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన కుంభమేళా లో 10 వేల మంది పారిశుధ్య కార్మికులు పాల్గొని గిన్నిస్ రికార్డులో చోటు దక్కించుకున్న విషయం తెలిసిందే. ఇప్పుడు ఆ రికార్డును బ్రేక్ చేయబోతున్నారు. పౌష్ పూర్ణిమ సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా.. ఫిబ్రవరి 26న శివరాత్రితో ముగియ నుంది. దాదాపు 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళాకు ప్రపంచం నలుమూలల నుంచి భక్తులు కోట్లాదిగా తరలివచ్చారు. అక్కడ గంగ, యమున, సరస్వతి నదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ దాదాపు 63 కోట్ల మందికిపైగా భక్తులు త్రివేణీ సంగమ స్నానం ఆచరించారు. శివరాత్రి చివరిరోజుతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. మొత్తంగా మహాకుంభ మేళాతో ప్రపంచం దృష్టిని భారత్ ఆకర్షించిందనడంలో సందేహం లేదు.





హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: ప్రతి ఏటా నిర్వహించే బయో ఏషియా సదస్సు హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ లైఫ్ సైన్సెస్ రాజధానిగా నిలబెట్టిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హెల్త్ కేర్ రంగం భవిష్యత్ నిర్దేశించటంతోపాటు ప్రపంచానికే మార్గదర్శనం చేసేలా బయో ఏషియా దేశ విదేశాలను ఆకర్షిస్తోందని చెప్పారు. దీని ద్వారా అంతర్జాతీయ స్థాయిలో పేరుపొందిన ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్స్, బయోటెక్ కంపెనీలు ఎన్నో హైదరాబాద్ నుంచి పనిచేస్తున్నాయని సీఎం చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో నిర్వహించిన బయో ఏషియా–2025 కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ'రాబోయే 10 సంవత్సరాలలో తెలంగాణను ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే పరిశోధనలు, కొత్త ఆవిష్కరణలను అందించే సంస్థలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తోంది. మేము ఇంతకాలం ఉన్నత విద్యపై పెట్టుబడులు పెట్టాం. ఎందరో శాస్త్రవేత్తలు, శాస్త్ర, సాంకేతిక నిపుణులు, ఇంజినీర్ల సమూహాన్ని తయారు చేశాం. జీనోమ్ వ్యాలీని కూడా ఏర్పాటు చేసుకున్నాం. హైదరాబాద్ కోర్ అర్బన్ సిటీ ఏరియా సేవల రంగానికి ప్రాధాన్యమిస్తాం. హైదరాబాద్ లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీతోపాటు ఎన్నో భారీ ప్రాజెక్టులు చేపడుతున్నాం. దేశంలో ఇప్పుడు హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహనాల రాజధానిగా అవతరించింది. దేశంలోనే అత్యధిక ఎలక్ట్రిక్ వాహనాల అమ్మకాలు ఇక్కడే జరుగుతున్నాయి. 3,000 ఎలక్ట్రిక్ బస్సులను ఆర్టీసీలో ప్రవేశపెడుతున్నాం. కోర్ సిటీ వెలుపల ఔటర్ రింగ్ రోడ్డు నుంచి రీజనల్ రింగ్ రోడ్డు వరకూ మాన్యుఫ్యాక్షరింగ్ హబ్‌ను అభివృద్ధి చేస్తాం. ప్రపంచంలోని అతిపెద్ద తయారీ కేంద్రాలలో ఒకటిగా దీన్ని నెలకొల్పుతాం. ప్రపంచం నలుమూలాల నుంచీ పెట్టుబడులను ఆహ్వానిస్తాం. ఓఆర్ఆర్.. ఆర్ఆర్ఆర్.. ఈ రెండు రింగ్‌లను రేడియల్ రోడ్లతో అనుసంధానిస్తాం. ఈ రహదారులకు ఇరువైపులా క్లస్టర్లను అభివృద్ధి చేస్తాం. తెలంగాణ భూ పరివేష్టిత రాష్ట్రం. ఒక మెగా డ్రై పోర్టును అభివృద్ధి చేసి ఏపీలోని సీ పోర్టుకు అనుసంధానించేందుకు ప్రత్యేక రైలు, రోడ్డు రవాణా సదుపాయాలు మెరుగుపరుస్తాం. బయోసైన్సెస్, బయోటెక్, లైఫ్ సైన్సెస్ రంగాల్లో ప్రపంచంలోనే అత్యుత్తమ పర్యావరణ వ్యవస్థకు చిరునామాగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆవిష్కరణలు, పరిశోధన, అభివృద్ధి, తయారీ, నైపుణ్యాల కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రణాళికతో పని చేస్తున్నాం. నిన్ననే హైదరాబాద్‌లో అమెజాన్ సంస్థ తమ కార్యకలాపాలను విస్తరించింది. ఇది మా సహకారానికి నిదర్శనం. తెలంగాణలో ఉన్న అనుకూలతలు, మా ప్రభుత్వ సహకారాన్ని అందుకోవాలని, మాతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రపంచస్థాయి దిగ్గజ కంపెనీలు అన్నింటినీ ఆహ్వానిస్తున్నాం. సులభమైన పారిశ్రామిక విధానం, మౌలిక సదుపాయాలు, ఆశించినంత మద్దతు అందించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. దేశ విదేశాల నుంచి పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. ఇక్కడ అత్యల్ప ద్రవ్యోల్బణం, అత్యధిక ఉద్యోగాల కల్పన ఉంది. ఇటీవల దావోస్ ప్రపంచ ఆర్థిక వేదికలోనూ తెలంగాణ రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించింది. విభిన్న రంగాలలో దాదాపు 50,000 ఉద్యోగాలు రానున్నాయి. గతేడాది లైఫ్ సైన్సెస్ రంగంలోనూ రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులను విజయవంతంగా ఆకర్షించాం. దాదాపు 150పైగా ప్రాజెక్టుల్లో ఈ పెట్టుబడులు విస్తరించాయి. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ఫార్మా గ్రామాలు అభివృద్ధి చేస్తున్నాం. ఐదు లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలను సృష్టించాలని ఆశిస్తున్నాం. ఫ్యూచర్ సిటీ ప్రాజెక్ట్ కింద కీలకమైన గ్రీన్ ఫార్మా సిటీ వేగంగా అభివృద్ధి చెందుతోంది. అతిపెద్ద ఫార్మాస్యూటికల్ కంపెనీలు అవగాహన ఒప్పందాలపై సంతకం చేశాయి. జర్మన్ కంపెనీ మి÷–టలెని బయోటెక్ జీనోమ్ వ్యాలీలో తన సెల్, జన్యు చికిత్సను ప్రారంభించింది. ఈ వేదిక పైనుంచి మరో నాలుగు బహుళజాతి కంపెనీలను మా పర్యావరణ వ్యవస్థలోకి స్వాగతిస్తున్నాం. 25 సంవత్సరాల్లో ఫార్మా తయారీ, ఐటీ, డిజిటల్ హెల్త్ పవర్ హౌస్‌గా హైదరాబాద్ పేరు నిలుపుకుంది. గతేడాది ఏఐ హెల్త్‌కేర్ సమ్మిట్‌ను విజయవంతంగా నిర్వహించాం. దేశవిదేశాల నుంచి బయో ఏషియా సదస్సుకు హాజరైన ప్రముఖుల గొప్ప మనస్సుకు అభినందనలు. మీరందరూ తెలంగాణను అనువైన వేదికగా ఉపయోగించుకుంటారని ఆశిస్తున్నా. జీనోమ్ వ్యాలీ ఎక్స్‌లెన్స్ అవార్డ్ పొందిన ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌ను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని' చెప్పారు. ఈ కార్యక్రమంలో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఐటి సెక్రటరీ జయేశ్ రంజన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాలు

## రాజన్న భక్తులకు ఉచిత అల్పాహారం, బస్సు ప్రారంభించిన ప్రభుత్వ విప్

వేములవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: అంగరంగ వైభవంగా ప్రారంభమైన మహాశివరాత్రి ఉత్సవాల ప్రారంభం అయ్యాయాయని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రాజన్న భక్తులకు ఉచిత అల్పాహారాన్ని, ఉచిత బస్సు ను ప్రారంభించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న భక్తులు ఉచిత అల్పాహారాన్ని వినియోగించు కోవాలని, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సూచనల మేరకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆలయ అధికారులు, అన్ని శాఖల అధికారులు పలుమార్లు సమావేశం ఏర్పాటు చేసుకొని మహాశివరాత్రి జాతర వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బంది కాకుండా మెరుగైన వసతులు కల్పించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని పేర్కొన్నారు... రాజన్న భక్తులకు తిప్పాపూరు. నుండి ఉచిత బస్సు సౌర్యాన్ని కల్పించామని భక్తులందరూ వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. రాష్టం నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి లక్షలాది మంది ఈ జాతరకు తరలి రానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, ఆలయా అధికారులు సమన్వయంతో ఎలాంటి లోటుపాట్లు లేకుండా రాజన్న భక్తులకు శీఘ్ర దర్శనం కలిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సాయంత్రం ఏడు గంటలకు స్వామివారికి పట్టు వస్త్ర సమర్పిస్తారని తదుపరి తిరుమల తిరుపతి దేవస్థానం నుండి పట్టు



వస్త్ర సమర్పిస్తారని పేర్కొన్నారు.. పెద్ద ఎత్తున రాజన్న భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించు స్వామి వారి సేవలో తరించాలని తెలిపారు.

# ఆధ్యాత్మిక శోభతో ఘనంగా వనదుర్గమ్మ వారి ఏర్పాట్లు పూర్తి

**భక్తుల రద్దీకి అనుగుణంగా బస్సు సర్వీసులు**

**మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు**

**883మంది పోలీసులతో భారీ భద్రత**



మెదక్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి25: ఆధ్యాత్మిక శోభతో ఘనంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహా శివరాత్రి జాతర నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు. మంగళవారం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి మహాశివరాత్రి సందర్భంగా జాతర ఏర్పాట్ల పై అదనపు కలెక్టర్ నగేష్, మెదక్ ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్న కుమార్ సంబంధిత జిల్లా అధికారులతో కలిసి ఏడుపాయల హరిత హోటల్ నందు రివ్యూ నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో జాతర ఏర్పాట్లపై సమీక్షించారు. ఫిబ్రవరి 26 నుంచి 28 వరకు 3 రోజుల పాటు ఏడుపాయల జాతర వేడుకలను అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్నట్లు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా జాతర నిర్వహించాల్సి ఉంటుందని, నిర్దేశించుకున్న పనులను జాతర సమయానికి సన్నద్ధమయ్యే విధంగా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏడుపాయల అమ్మవారి క్షేత్రంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే జాతర ఆధ్యాత్మికంగా, దైవికంగా నిబంధనలు పాటిస్తూ, ఎక్కడ ఎలాంటి లోపాలు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల ఆలయంలో జరిగే పూజలలో ఎలాంటి లోపాలు ఉండకుండా చూడాలని, శాస్త్రపరంగా అమ్మవారి పూజలు ఘనంగా జరగాలని, భక్తులకు త్వరగా దర్శనం లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, జాతర నిర్వహణకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఏడుపాయల మహాశివరాత్రి జాతర సందర్భంగా ఎక్కువ బస్సు సర్వీసులు నడపాలని, జాతరకు ఎక్కువ భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తుల రద్దీ ఆధారంగా డిపో మేనేజర్లు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ అవసరమైన రోడ్లలో అదనపు సర్వీసులు నడపాలని సూచించారు. జాతర సందర్భంగా వచ్చే భక్తులకు త్రాగునీటి ఇబ్బందులు కలక్కుండా ఎక్కడికక్కడ త్రాగునీటి సదుపాయాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఆలయ పరిసరంలో అపరిశుభ్రత కాకుండా మూడు షిఫ్ట్ లో పారిశుధ్య సిబ్బంది విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా వైద్య క్యాంపులు ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యమైన ప్రదేశాలలో అన్ని పందిళ్ళ వద్ద మంటలు ఆర్పే ఫైర్ యంత్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారని, అందుకు అనుగుణంగా జాతరను పర్యవేక్షించేందుకు అన్ని శాఖల అధికారుల నోడల్ ఆఫీసర్ల సమన్వయంతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, భక్తుల కోసం ఎక్కడికక్కడ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని భక్తులు మెచ్చేలా ఏర్పాటు చేసినట్లు వివరించారు. మత్స్య శాఖ ఆధ్వర్యంలో 150మంది గజ ఈతగాళ్లు, 2అగ్నిమాపక వాహనాలు, ఒక ద్విచక్ర వాహనం, ఒక హాస్పిటల్ తో పాటు 10వైద్య శిబిరాలు, 4 అంబులెన్స్ లు, 251మంది వైద్య



సిబ్బంది, వివిధ ప్రాంతాల నుండి ఆర్టీసీ 400 బస్సులు, టేకుల గడ్డ బస్టాండ్ నుండి 10 ఉచిత మినీ బస్సులు, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 9 సంచార బృందాలు, 2 చెక్ పోస్టులు, 144 త్రాగునీటి నల్లాల యూనిట్లు, 476 శౌచాలయాలు, 12 జల్లు స్నానాలు, 27 ట్యాంకర్లు సిద్ధం చెత్త సేకరణ కోసం 598 మంది పారిశుధ్య కార్మికులు 8 ట్రాక్టర్లు, 5 ఆటోలు సిద్ధం చేశామని తెలిపారు. పోలీసు బందోబస్తు... జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ముగ్గురు డీఎస్పీలు, 20మంది సీఐలు, 61మంది ఎస్సైలు, 45మంది ఏఎస్సైలు, 96మంది హెడ్ కానిస్టేబుళ్ళు, 301మంది కానిస్టేబుళ్లు, 91మంది మహిళా కానిస్టేబుళ్లు, 252మంది హోంగార్డులు, 14మంది మహిళా హోంగార్డులు మొత్తం 883మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారని తెలిపారు.





మలక్ పేట యశోద హాస్పిటల్ ఆధ్వర్యంలో గత ఐదు సంవత్సరాలు క్రితం చికిత్స పొంది ఎంతో హాయిగా జీవిస్తున్న పాతరోగులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో క్యాన్సర్ వస్తే ఇక జీవితం ముగిసినట్లేనని అనుకునేవారని,అంతేకాకుండా చికిత్స కోసం అంత డబ్బు లేదని భయపడి ఆసుపత్రికి వచ్చేవారు కాదన్నారు.ఇప్పుడు నిరుపేదలకు కూడా ఆరోగ్యశ్రీ తో అనేక అత్యాధునిక రేడియేషన్ యంత్రాలు అందుబాటులో ఉన్నాయని వాటి సహకారంతో సూర్యాపేట కేంద్రంగా కొంతమంది క్యాన్సర్ రోగులకు సమగ్రమైన రక్షణ అందించేందుకు వారి ప్రాణాలను కాపాడేందుకు కట్టుబడి చికిత్స అందించడంతో ఎంతో ఆరోగ్యంగా గత ఐదు సంవత్సరాలుగా జీవిస్తున్నారన్నారు. 2018 నుండి 2022 మధ్యకాలంలో ఈ ఐదుగురు మహిళలు వివిధ రకాల కారణాలతో ఆసుపత్రిలో జాయిన్ అయ్యారన్నారు. పరీక్షల అనంతరం రోగ నిర్ధారణ కావడంతో అత్యాధునిక చికిత్స అందించడంతో రోగం నుండి కోలుకొని వారి పనులు వారు చేసుకుంటున్నారని తెలిపారు. వారి జీవితాలను చూసినట్లయితే ఆసుపత్రి సామర్థ్యం, అంకిత భావం కనిపిస్తుందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు డబ్బు ఉన్న వారికే కాకుండా నిరుపేదలకు కూడా ఆరోగ్యశ్రీతో అత్యాధునిక చికిత్స అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. దైనిక జీవితంలో మద్యం, జంక్ ఫుడ్, పొగ తీసుకోవడం,జీవనశైలిలో మార్పు తో శరీరంలో కలిగే మార్పులను వెంటనే గుర్తించి తొలిదశలోనే ఆసుపత్రికి రావాలన్నారు. సిటీ స్కాన్,ఎంఆర్ఐ స్కాన్, పిఈటి సిటీ స్కాన్, బయాప్సీ లాంటి విధానాల్లో సమగ్రంగా వాళ్లకు పరీక్షలు జరిపి పరిస్థితి అంచనా వేశాక,రోగం నిర్ధారణ అయ్యాక చికిత్స ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రోగులకు ఐదు నుండి ఆరు వారాల అధునాతన రేడియేషన్ థెరఫీ,వారానికి ఒకసారి కీమోథెరపీ,మూడు వారాల బ్రాకి థెరఫీలతో కూడిన ప్రత్యేక చికిత్స అందజేస్తామన్నారు. కొద్దిరోజుల్లోనే రోగం నుండి బయటపడి మామూలు వ్యక్తులుగా జీవించవచ్చు అన్నారు. ఈరోజుల్లో జీవనశైలి మార్పులో భాగంగా ప్రతి ఆరు నెలలకు ఒకసారి ప్రతి మనిషి పరీక్షలు చేయించుకోవాలన్నారు. తొలి దశల్లో ఆసుపత్రిలో జాయిన్ అయితే తొందరగా రోగం నుండి కోలుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గోరుకంటి పవన్,యూనిట్ హెడ్ కే శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్ చిదుర, పిఆర్ఓ వాసు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జరిపేందుకు వీలుగా పోలింగ్ కేంద్రాలలో అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండాలని, సీసీ కెమెరాలు లేదా వెబ్ కాస్టింగ్ తప్పనిసరిగా ఉండాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరికి ఓటర్ స్లిప్ పంపిణీ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల వద్దఫిబ్రవరి 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శాసనమండలి ఎన్నికల పోలింగ్ జరుగుతుందని అన్నారు. పోలింగ్ కేంద్రం పరిసరాలను చెక్ చేసుకోవాలని, 100 మీటర్ల రేడియస్ లో ఎన్నికలను ప్రభావితం చేసేలా ఎటువంటి ప్రచారం జరగడానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద డమ్మీ బ్యాలెట్ అతికించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు లైన్లో వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, దివ్యాంగులు వృద్ధులు గర్భిణీ స్త్రీలు ప్రాధాన్యతతో ఓట్లు వేసే విధంగా చూడాలని, 100 మీటర్ల పరిధిలో ఓటర్ సహాయ కేంద్రానికి హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు పాస్పోర్ట్ డ్రైవింగ్ లైసెన్స్ పాస్ బుక్ , పాన్ కార్డు ఆధార్ కార్డు, పెన్షన్ డాక్యుమెంట్, జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, యూడి ఐడి, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు గుర్తింపు కోసం ఓటర్లు తమ వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని అన్నారు. పోలింగ్ నాడు ఉదయం ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్ ను ఏజెంట్లకు



చూపించాలని, గ్రీన్ పేపర్ లో ఏజెంట్ల సంతకాలు తీసుకుని సీజ్ చేయాలని, బ్యాలెట్ బాక్స్ పై పోలింగ్ కేంద్రం వివరాలు ఉండే విధంగా పేపర్ అతికించాలని, ఓటర్ సీక్రసి కాపాడేందుకు వీలుగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు ఒకసారి అంటే 10 గంటలకు, 12 గంటలకు, 2 గంటలకు, పోలింగ్ ముగిసిన తరువాత 4 గంటలకు పోలింగ్ వివరాలను ప్రకటించాలని అన్నారు. సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటర్ స్లిప్పులు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఓటు వేసే అవకాశం కల్పించాలని, అన్నారు. చివరి ఓటర్ ఓటు వినియోగించుకున్న తర్వాత నిబంధనలు ప్రకారం బ్యాలెట్ బాక్సులను మూసివేసి సీల్ చేయాలని, ప్రతి ఒక్క సిబ్బంది తన మాన్యువల్ ను ఒకటికి రెండు సార్లు పరిశీలించు కోవాలని , విధులను పక్కగా నిర్వహిస్తూ ప్రశాంతంగా ఓటింగ్ జరిగేలా చూడాలని అన్నారు. అనంతరం కోనరావుపేట మండలం వెంకట్రావు పేట గ్రామంలోని ఇసుక రీచ్ ను పరిశీలించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్ తహసిల్దార్లు విజయ్ ప్రకాష్ రావు , మహేష్, సుజాత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయంతం చేయాలి

## జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్

కరీంనగర్, యదార్థవాది, ఫిబ్రవరి 25: జాతీయ బీసీ మహిళా సంక్షేమ సంఘం జిల్లా ఆధ్యక్షురాలు గుంటీ స్వరూపశ్యామ్ అధ్యక్షతన జాతీయ ఉపాధ్యక్షురాలు మట్ట జయంతి గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. వచ్చే నెల మార్చి 18,19 తేదీలలో ఢిల్లీలో జాతీయస్థాయిలో తెలంగాణ భవన్లో జరిగే మహిళా సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 20 మంది ఎంపీలు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం మహిళలకు కేటాయించిన 33% రిజర్వేషన్లలలో బీసీ మహిళలకు 33 శాతం లో 50% సబ్ కోట కల్పించాలని ప్రధానమైనటువంటి అంశం మీద ఈ సెమినార్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి మహిళలు పెద్ద ఎత్తున జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని కరీంనగర్ ప్రెస్ భవన్లో జరిగిన సమావేశంలో కోరారు. మహిళలతో పాటు బీసీ అన్నదమ్ములు బీసీ సంఘాల్లో ఉన్నటువంటి బీసీ కుల సంఘాల బీసీ సంఘాల నాయకులు కూడా తరలి రావాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సీనియర్ జర్నలిస్టు తెలంగాణ ఉద్యమ కారుడు విఠల్,బీసీ మహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కీర్తిలత,యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నర్సింగోజు శ్రీనివాస్,మహిళా జిల్లా అధ్యక్షురాలు స్వరూపశ్యాం, ఓయూ జేఏసీ నాయకుడు మహిపాల్ యాదవ్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు రమా ముదిరాజ్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం తెలంగాణ కన్వీనర్ ఐల ప్రసన్న, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీనివాస్, నగర అధ్యక్షులు అనుమాస నితిన్ బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు



### ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ముస్తాబవుతున్న ఆలయం

### మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

వేములవాడ, యదార్థవాది, ఫిబ్రవరి 25: దక్షిణకాశీ క్షేత్రం, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ప్రభుత్వ యంత్రాంగం సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్ లు దర్శించుకుని, మహాశివరాత్రి జాతర సందర్భంగా చేపట్టిన ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ అధికారులు పలు సూచనలు చేశారు. క్యూ లైన్లు, కోడె మొక్కు లైన్, ధర్మగుండం, ప్రధాన ద్వారం, ప్రసాదం తయారీ కేంద్రాన్ని, అంబేద్కర్ కూడలిని పరిశీలించారు. ఎక్కువ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా క్షేత్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ శాఖ తరపున పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. పార్కింగ్ కు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టామని వివరించారు. కార్యక్రమంలో వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, తహాశీల్దార్ మహేష్, ఈఈ రాజేష్, సీఐ వీరప్రసాద్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి



సిద్దిపేట, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: వసతి గృహాలలో నాణ్యమైన సరుకులతోనే ఆహారం వండి వడ్డించాలని జిల్లా కలెక్టర్ ఎం. మనో చౌదరి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ నంగునూరు మండలం పాలమాకుల గ్రామంలో గల ఎస్సీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. 93 మంది విద్యార్థులు గల ఈ హాస్టల్లోని డార్మెటరీలలో విద్యార్థులు పడుకునేందుకు ఉపయోగిస్తున్న బెడ్లను మరియు పరుపులను పరిశీలించారు. డైనింగ్ హాల్ వంటగదిని, స్టోర్ రూమ్ పరిశీలించి పప్పులు, బియ్యం ఇతర వంట సరుకులను చేతిలోకి తీసుకొని పరిశీలించి అన్ని నాణ్యతగా ఉన్నాయని ఎప్పుడైనా వాటిని సరఫరా చేసే కాంట్రాక్టర్ తక్కువ క్వాలిటీ ఇవి పంపిస్తే వెంటనే వాపస్ చేసి వివరాలను అధికారులకు అందించాలని హాస్టల్ సంక్షేమ అధికారి భార్గవ్ ని ఆదేశించారు. అలాగే పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులు ఆహారాన్ని పూర్తిగా తినేలా పరిరక్షించాలని అన్నారు. హాస్టల్ భవనం పైకప్పు అక్కడక్కడ పెచ్చు లూడడం గమనించి వర్షాకాలంలో వాటర్ లీకేజ్ కాకుండా మరమత్ చేసేందుకు సంబంధిత ఇంజనీర్ చే ఎస్టిమేట్ చేసి పంపాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి హామీద్ ను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట నగునూర్ తాసిల్దార్ సరిత తదితరులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం

జయశంకర్/భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: న్యాయవాదులు, బ్యాంకు ఇన్సూరెన్సు కంపెనీల మేనేజర్లు, ఆర్ టి సి సూపరింటెండెంట్ లతో నేషనల్ లోక్ అదాలత్ సమన్వయ సమావేశం మంగళవారం జరిగింది. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ సెషన్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పి. నారాయణ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ లో పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలనీ, సమన్వయము తో పని చేయాలని సూచించారు. లోక్ అదాలత్ లో కేసులు పరిష్కరించుకుంటే కలిగే లాభాలను ప్రజలకు తెలియజేయాలని అన్నారు. బ్యాంకులు, ఇన్సూరెన్సు కంపెనీలు, ఆర్ టి సి లో పెండింగ్లో ఉన్నటువంటి ప్రీ లిటిగేషన్ కేసులను లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని జడ్జి సూచించారు. మార్చ్ 8 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో అందరూ పాల్గొని పెద్ద ఎత్తున కేసుల పరిష్కారం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్రా రావు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి. అఖిల, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ మెరుగు రవీందర్, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ జి. ప్రియాంక తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు మేనేజర్లు, టి జి ఎస్ ఆర్ టి సి బస్సు డిపో సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి పైప్ లైన్ ను వెంటనే నిర్మించాలి



హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి మంగళవారం హుస్నాబాద్ పట్టణంలో పర్యటించారు. ముందుగా హుస్నాబాద్ పట్టణ ఎంట్రన్స్ లో హుస్నాబాద్ పట్టణం మీదుగా నిర్మిస్తున్న జాతీయ రహదారి పనులను పరిశీలించారు. రహదారి ఇరువైపుల నిర్మిస్తున్న డ్రైనేజీ ని పరిశీలించారు. ఈ సందర్భంగా నేషనల్ హైవే అథారిటీ అధికారులు జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న నిర్మాణాల ప్రగతిని వివరించారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలో జాతీయ రహదారి వెంబడి నిర్మిస్తున్న డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్ పనులను పది రోజులుగా పూర్తి చేయాలని, జిల్లాలో అక్కడక్కడ పెండింగ్లో ఉన్న మెదక్-ఎల్కతుర్తి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని నేషనల్ హైవే అథారిటీ అధికారులను నిర్మాణ సంస్థ ఇంజనీర్లను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటుకు మహిళా శక్తి భవనం నిర్మాణానికి లెంకలగడ్డ ఉమ్మాపూర్ లలో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, తాసిల్దార్ రవీందర్ రెడ్డిలు ప్రభుత్వ స్థలాలను జిల్లా కలెక్టర్ కు చూపించి వాటి విస్తీర్ణం తదితర వివరాలను అందించారు.

# నానో టెక్నాలజీతో విమాన రాజగోపురం



నల్గొండ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: ప్రపంచ అద్భుత ఆధ్యాత్మిక క్షేత్రంగా విరాజిల్లుతున్న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కొత్త రూపు సంతరించుకుంది. రాష్ట్రంలో ఏ దేవాలయంలో లేని విధంగా ఆలయ విమానం గోపురం స్వర్ణమయమైంది. బంగారు తొడుగులతో స్వామివారి ప్రతిమ దేదీప్యమానంగా వెలుగుతూ ఆకర్షణీయంగా కనువిందు చేస్తోంది. దేశంలోనే మొట్టమొదటి ఎత్తయిన స్వర్ణగోపురంగా రికార్డు సృష్టించింది.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయాన్ని మాజీ సీఎం కేసీఆర్ చరిత్రలో నిలిచి పోయేలా పునర్నిర్మాణం చేపట్టారు. ఆలయ ఉద్ఘాటన తర్వాత లక్ష్మీ నరసింహస్వామి దివ్య విమాన గోపురాన్ని125 కిలోల స్వచ్ఛమైన బంగారంతో తాపడం చేయాలని నిర్ణయించారు. ఆలయ హుండీ కానుకలు, భక్తుల దాతలతో వచ్చిన 68.84 కిలోల బంగారంతో ప్రధానాలయ విమాన గోపురానికి స్వర్ణ తాపడం చేయించారు. యాదగిరిగుట్ట ఆలయంలో బంగారు గోపురాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆలయంలో జరిగిన దివ్య విమాన స్వర్ణ గోపుర మహా కుంభాభిషేక మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహా పూర్ణాహుతిలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పూర్ణకుంభ స్వాగతం పలికి రేవంత్ దంపతులకు వేదపండితులు ఆశీర్వాదం ఇచ్చారు. ఐదు రోజులుగా స్వర్ణ విమానావిష్కరణ, మహా సంప్రోక్షణ, మహా కుంభాభిషేకాలను ఆలయ అర్చకులు వేద పండితులు వైభవంగా నిర్వహించారు.ఆలయ ఉత్తర తిరువీధిలో నారసింహ హోమం, మహా కుంభాభిషేకంతో పాటు పంచకుండాత్మక యాగం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. హోమ గుండాల మధ్యలో స్వామివారిని ఆవాహన చేసి ప్రతిష్టించి 108 మంది రుత్వికులు యజుర్వేదాలు ఆలపించారు. వానమామలై మధుర పీఠాధిపతి రామానుజ జీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో 60మంది రుత్వికులు లక్ష్మీ, నరసింహ, సుదర్శన, రామాయణం, భాగవతం, మూల మంత్ర హవనాలు, మూల మంత్ర జపాలతో పాటు ఉదయం సాయంత్రం విష్ణు, నరసింహ, రామాయణం, భాగవత పారాయణాలతో పాటు అభిషేకాలు నిర్వహించారు.ప్రధానాలయ పంచతల విమాన గోపురం ఎత్తు 47 అడుగులతో అతి ఎత్తైన స్వర్ణ గోపురంగా రికార్డు సృష్టించింది. స్వర్ణ గోపురానికి ఆరడుగుల ఎత్తుతో సుదర్శన చక్రాన్ని రూపొందించారు. 16 కర్ణకూటములు, 16 ముఖశాలలు, నాలుగు మహా నాసికాలు, 24 కేశమూర్తి, నాలుగు తార్క్ష్య,పక్ష్య,గరుడ, సుపర్ణ మూర్తులు, నాలుగు వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న అనిరుద్ధ మూర్తులు, ఐదు నరసింహ మూర్తులు, 8 సింగం మూర్తుల రూపాలు రూపొందించారు. విమానంపై ఉన్న నరసింహ అవతారాలు, కేశవ నారాయణ, లక్ష్మి, గరుడ మూర్తి ఆకారాలు భక్తులకు ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేస్తున్నాయి.మహాబలిపురంలో రాగి తొడుగులను తయారు చేసి చెన్నైలోని స్మార్ట్ క్రియేషన్స్ కంపెనీ ద్వారా స్వర్ణ కవచాలను ఆలయ గోపురానికి ఏర్పాటు చేశారు. గత ఏడాది దసరా రోజున చేపట్టిన స్వర్ణ తాపడం పనులు ప్రారంభించారు. స్వర్ణ తాపడం పనుల కోసం స్వామి వారికి హుండీల ద్వారా 1300 కిలోల వెండి, నగల రూపంలో వచ్చిన బంగారాన్ని విమాన గోపురం తయారీకి వినియోగించింది. గర్భాలయంపై 49.5 అడుగుల ఎత్తు, 10,857 చదరపు అడుగుల మేర ఉన్న విమానానికి 68 కిలోల బంగారంతో తాపడం పనులు పూర్తి చేశారు. 50.5 అడుగులతో దేశంలోనే అత్యంత ఎత్తయిన పంచతల గోపురంగా నిలుస్తోంది. రాష్ట్రంలో ఇప్పటి వరకు ఏ ఆలయ గోపురానికి స్వర్ణ తాపడం లేదు. నానో టెక్నాలజీతో 24 క్యారెట్ల బంగారం తాపడంతో 50 ఏళ్లపాటు చెక్కుచెదరకుండా ఉండేలా పనులు చేశారు.

# తక్కువ వడ్డీకే యూబీలో గృహ రుణాలు

ముంబై, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: రిజర్వు బ్యాంక్ కీలక వడ్డీరేట్లను పావు శాతం తగ్గించడంతో ఒక్కో బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. ఇప్పటికే బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ, ఇతర బ్యాంకులు రెపో రేటుతో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేట్లను తగ్గిస్తున్నాయి. దీంట్లోభాగంగా యూనియన్ బ్యాంక్, సెంట్రల్ బ్యాంక్లు తమ గృహ రుణాలపై వడ్డీరేటును తగ్గించాయి. 20 ఏండ్ల కాలపరిమితి తో గృహ రుణాలు తీసుకున్న వారికి ఈ రెండు బ్యాంకులు 8.10 శాతంవడ్డీకే రుణాలు అందిస్తున్నాయి. అంటే లక్ష రూపాయల రుణంపై ఈఎంఐ రూ.843గా నిర్ణయించింది. మిగతా బ్యాంకులు కూడా ఈ స్థాయిలోనే వడ్డీరేట్లను వసూలు చేస్తున్నాయి.

ఇష్టారీతిగా రైతులు పంట ఉత్పత్తులను ఆరబెట్టుకునేందుకు పోస్తున్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని సిద్ధులగుట్ట వెనకాల, ఆలూరు బైపాస్ రోడ్డు తో పాటు మండలా ల్లోని గ్రామాల్లోని అన్ని ప్రధాన రోడ్లలో రైతులు పంట ఉత్పత్తులను అరబోయడంతో రోడ్లపై ప్రయాణించే ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు. రైతులు రోడ్లపై పోస్తున్న ఎర్ర జొన్న పంట ఉత్పత్తుల వల్ల అనుకోకుండా ప్రమాదాలు సంభవిస్తే ప్రాణాలు హరిలో రంగ హరే అన్న రీతిలో పరిస్థితి తయారైందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్లపై రైతులు ధాన్యం ఆరబోస్తుండటంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. రైతులు వ్యవసాయ ఉత్పత్తులను ఆరబెట్టేందుకు ప్రత్యేకమైన సిమెంట్ కల్లాలు లేకపోవడం వల్ల రైతులు రోడ్లను వినియోగించుకుం టున్నారు. వరి ధాన్యం, జొన్న, మొక్కజొన్న పంటలను ఆరబోయడానికి రైతులు ఉదయం ఆరబోసిన ధాన్యాన్ని సాయంత్రం కుప్పలు చేసి రాత్రిళు అక్కడే ఉంచుతున్నారు. సాయంత్రం, రాత్రి, ఉదయం సమయంలో కుప్పలు గమనించక పోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గత ఏడాది ఆర్మూర్ నుంచి నిజామాబాద్ వెళ్లే రోడ్డులో మాక్లూర్ మండల శివారులో మండలం లో ఇలా రోడ్ల పైన కుప్పలుగా పోసిన వరి ధాన్యాన్ని గమనించకుండా ప్రమాదం సంభవించి ఆర్మూర్ మున్సిపల్ ప్రాంతానికి చెందిన ఓ ప్రభుత్వ ఉద్యోగి పుచ్చుల సుమన్ దుర్మరణం పాలయ్యాడు. ఇప్పటికైనా ప్రధాన రహదారులపై రైతుల పంట ఉత్పత్తులు ఆరబోయడం వల్ల జరిగే ప్రమాదాలను సంబంధిత అధికారులు అరికట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. రైతులకు పంట ఉత్పత్తులు ఆరబెట్టు కునేందుకు సరియైన రీతిలో కల్లాలను నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

శాసన మండలిలో ఉపాధ్యాయుల గొంతుకనై ప్రశ్నిస్తానని కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి వై. అశోక్ కుమార్ అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీతో మన హక్కుల కోసం పోరాడుతున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీగా గెలిపిస్తే సిపిఎస్ రద్దుకు కృషి చేస్తానని, కాంట్రాక్టు ఉపాధ్యాయులను రెగ్యులరైజ్ చేసేలా ప్రభుత్వంతో పోరాడుతానని హామీ ఇచ్చారు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 ద్వారా చెందిన వ్యక్తులు గెలిస్తే ప్రభుత్వ విధ్య నిర్వీర్యం చేస్తారని, ప్రభుత్వ పాఠశాలలో పని చేసే గెజిటెడ్ హెచ్ఎం, నిరంతర పోరాట నాయకులు అశోక్ కుమార్ అభ్యర్థిత్వా న్ని బలపరచి మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కోరారు. సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్ పోచయ్య, పర్శరాములు గౌడ్, పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు జీవన్ రాజు, సీనియర్ ఉపాధ్యాయులు కోలరాజమల్లు, విశ్రాంత ఎంఈఓ డానియల్, సీనియర్ విశ్రాంత ఉపాధ్యాయులు దేవదానం, సీనియర్ విశ్రాంత హెచ్ఎం నేదునూరి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి సిపిఎం పార్టీ మద్దతు




మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: మంథనిలోనీ ప్రజా సంఘాల కార్యాలయంలో సిపిఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈనెల 27న జరిగే కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థిని ఓడించాలని కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని ఈ సమావేశంలో పట్టభద్రులకు విజ్ఞప్తి చేశారు. బిజెపి ప్రభుత్వం గత ఎన్నికల హామీలలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి ఉద్యోగాల భర్తీ లో ఘోరంగా వైఫల్యం చెందిందని అన్నారు ఈ దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు ధారాదత్తం చేస్తుందని లాభాల బాటలో ఉన్న ఎల్ఐసిని వంద శాతం ప్రైవేట్ పరం చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవవిలంబిస్తున్న బిజెపిని ఓడించాలని పిలుపునిచ్చారు. విద్యావంతుడు విద్యారంగా సమస్యలు నిరుద్యోగ సమస్యలు ఈ ప్రాంత సమస్యలు శాసనమండలిలో లేవనెత్తి ఈ ప్రాంత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని కాబట్టి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేసి గెలిపించాలని నియోజకవర్గ పట్టబద్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం నాయకులు గొర్రెంకల సురేష్, బావు రవి, మంథని లింగయ్య, ప్రసాద్, అక్కపాక దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ2 ఐఎన్టియసి లో..

# భారీ చేరికలు

- వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో
- కండువాలు కప్పి ఆహ్వానించిన జనక్ ప్రసాద్



తాండూర్, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: సింగరేణిలోని ఆర్జీ 2 ఐఎన్టియుసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఐఎఫ్టియు, టీబీజీకేఎస్ నాయకులతో పాటు ఇతర కార్మికులు పెద్ద ఎత్తున ఐఎన్టీయూసీలో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ హాజరై కండువాలు కప్పి సాధారణంగా యూనియన్ లోకి చేర్చుకున్నారు. ఈ సందర్భంగా జనప్రసాద్ మాట్లాడుతూ కష్టపడే వారికి యూనియన్ లో సముచిత స్థానం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐ ఎన్ టి యు సి లో చేరిన ఐఎఫ్టియు IFTU రాష్ట్ర సహాయ కార్యదర్శి సాలిగామ మల్లేష్ కు కేంద్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తూ వేదికపైనే ప్రకటించారు. యూనియన్ లో చేరిన వారిలో ఐఎఫ్టియు బ్రాంచి నాయకులు గుర్రం రవి,టిబిజికెఎస్ మాజీ ఫిట్ సెక్రటరీ నాగేశ్వరరావు, ఆపరేటర్లు ఏల్పుల తిరుపతి రెడ్డి, బండ తిరుపతిరెడ్డి, జాదవ్ జగదీష్ నాయక్, పరశురాం, కుమారస్వామి, సుదర్శన్ రెడ్డి, కుంట శ్రీనివాస్, రాసకట్ల సదానందం,ఓశాక రాజ్ కుమార్, పోచంపల్లి మధు, పారిపల్లి వెంకటి లు కండువాలు కప్పుకోగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టీయూసీ నాయకులు అక్రమ్,ధర్మపురి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మేధావులారా,ఉపాధ్యాయులారా ఆలోచించండి..ఆదరించండి

## -ఎమ్మెల్సీ ఓటర్లకు బీజేపీ మంథని అసెంబ్లీ ఇంచార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి పిలుపు




మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: మేధావులారా,ఉపాధ్యాయులారా ఆలోచించండి ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య లను ఆదరించి గెలిపించాలని బిజెపి పార్టీ పెద్దపెల్లి జిల్లా మాజీ అధ్యక్షుడు, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి కోరారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్కా కొమురయ్య లకు మద్దతుగా మంగళవారం బీజేపీ పార్టీ నాయకులతో కలిసి మంథని పట్టణం లో సునీల్ రెడ్డి ఎంఎల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ అభ్యర్థులకు మీ మొదటి ప్రధ్యాన్యత ఓటు వేయాలని పిలుపునిచ్చాడు.నమ్మించి మోసం చేస్తున్న కాంగ్రెస్ కు బుద్ధి రావాలంటే ఈ ఎన్నికల్లో బీజేపీనీ గెలిపించాలని చట్టసభల్లో మీ తరపున ప్రశ్నించే గొంతులు ఉండాలంటే బీజేపీ ఎంఎల్సీ అభ్యర్థులు గెలవాల్సిందేన్నారు. మోసం చేసిన కాంగ్రెస్ కు ఓటుతో గుణపాఠం చెప్పాలని ఈ గెలుపు చాలా కీలకం మేదావులంతా తెలంగాణ భవిష్యత్ ను నిర్ణయించే ఎన్నికలు కాబట్టి ఇప్పుడున్న పరిస్థితులను వల్ల భవిష్యత్ కోసం బీజేపీ నీ గెలిపించండి అంటూ 317 జీవో కి వ్యతిరేకంగా బిజెపి పోరాటం చేసింది నీరుద్యోగ సమస్యలపై బిజెపి చేసినా పోరాటాలను ఓటర్లు గమనించాలని అన్నారు. ఆదిశగా మేధవులంతా.. ఆలోచిస్తారని.. పార్టీ అభ్యర్థులను ఆశీర్వదిస్తారని నమ్ముతున్నామన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీ గెలుపు తధ్యం ఓటర్లుఅంతా మీ మొదటి ప్రాధాన్యత ఓటును అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య లకు వేసి మద్దతు ఇవ్వలని కోరారు .ఈ కార్యక్రమం లో బీజేపీ నాయకులు చల్ల నారాయణ రెడ్డి ,బీజేవైఎం రాష్ట్ర కోశాధికారి మంథని అసెంబ్లీ ఎంఎల్సీ ఎన్నికల ప్రభారీ నీలకంఠం పాండు ,అసెంబ్లీ కన్వీనర్ బిరుదు గట్టయ్య ,అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్ ,మంథని పట్టణ ,మండల అధ్యక్షులు సంతోష్ ,రాజేందర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు బోగోజు శ్రీనివాస్ ,మంథని మాజీ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సదాశివ్ ,కామన్పూర్ మండల ఇంచార్జి చిలువేరి సతీష్ సీనియర్ నాయకులు సామల అశోక్ ,నరమళ్ల కృష్ణ,లక్ష్మణ్, ఎడ్ల సాగర్ ,శ్రవణ్ ,సత్యం,అయింటి మల్లేష్ ,మహేష్ ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుంచి మహాశివరాత్రి జాతర ప్రారంభం

## భారీగా తరలిరానున్న భక్తులు మహాశివరాత్రి సందర్భంగా రెండు రోజులు కొనసాగనున్నా జాతర




మంచిర్యాల, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామ సమీపంలో గల బుగ్గ రాజరాజేశ్వరి స్వామి ఆలయం మహాశివరాత్రి జాతరకు ముస్తాబయింది. మూడు రోజుల పాటు బుగ్గ దేవాలయంలో జాతర వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుగుతాయి. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశారు. పట్టణానికి ఆరు కిలోమీటర్ల దూరంలో అటవీ ప్రాంతం గుట్టల మధ్య వెలసిన బుగ్గ దేవాలయం మహాశివరాత్రి జాతరకు ప్రసిద్ధిగాంచింది. ఈనెల 25 నుంచి 27 వరకు మహాశివరాత్రి వేడుకలు దేవాలయంలో పారవశ్యంలో జరుగుతాయి. జాతరకు దేవాలయంలో తగిన వసతులు కల్పించారు. దేవాలయానికి మొక్కులు చెల్లింపు కోసం భక్తులు మంచిర్యాల కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుండి వేలాదిగా భక్తులు తరలి వస్తారు. ఆలయ సమీపంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. బుగ్గ దేవాలయం జాతరకు మూడు రోజుల పాటు భక్తులతో సందడి కొనసాగుతుంది. శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు ఉపవాసాలతో ఉంటూ మూడు రోజులపాటు పూజలు నిర్వహిస్తారు. దర్శనం కోసం వచ్చే భక్తులకు తాగునీటి సదుపాయంతో పాటు ఎమర్జెన్సీ వైద్య క్యాంపును ఏర్పాటు చేశారు . పగటిబందిగా భద్రత చర్యలు... బుగ్గ జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత చర్యలను పకడ్బందీగా చేపట్టారు. బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ ఆధ్వర్యంలో బాంధవస్తు కోసం భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

# మంత్రపురిలో ప్రసిద్ధిగాంచిన పంచ శివాలయాలు



- -శివరాత్రికి ముస్తాబవుతున్న ఆలయాలు
- -దక్షిణ భారతదేశంలోనే పశ్చిమముఖంగా వెలిసిన ఏకైక శివలింగం
- -మహిమాన్విత శివలింగానికి నిత్య పూజలు

మంథని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: మహా శివరాత్రి పర్వదినమున పురస్కరించుకొని మంథని పట్టణంలోని శివాలయాల ను అందంగా అలంకరిస్తున్నారు. ఈనెల 26న మహా శివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రంగా ప్రసిద్ధిగాంచిన మంత్రపురి లోని శ్రీ ఓంకారేశ్వర, శ్రీ భిక్షేశ్వర, శ్రీ శీలేశ్వర - సిద్దేశ్వర, శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయాల్లో నిర్వహించబడే శివపార్వతుల కళ్యాణ మహోత్సవానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. పంచ ముఖాలు కలిగిన భోళా శంకరునికి మంత్రపురిలో ఐదు శివాలయా లు వందల సంవత్సరాలుగా ఎంతో ప్రసిద్ధిగాంచాయి. ముఖ్యంగా తమ్మి చెరువు కట్ట వీధిలో గల శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయంలో పశ్చిమ ముఖంలో వెలసిన శ్రీ భిక్షేశ్వర స్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచింది. కాశీ తర్వాత పశ్చిమ ముఖద్వారంగా వెలసిన ఏకైక శివ లింగంగా శ్రీ భిక్షేశ్వర స్వామి దేవాలయం ఎంతో ప్రాము ఖ్యత సంతరించుకుంది. శ్రీ భిక్షేశ్వర స్వామి భక్తులకు భిక్ష పెట్టేవా దుగా చెప్పబడుతుంది. గతంలో బోడగుడిగా పిలువబడే శ్రీ భిక్షేశ్వర దేవాలయానికి కీర్తిశేషులు మహావాది విస్సయ్య కుమారుడు నరస య్య శిఖరాన్నికట్టించారు. ఈఆలయంలో మరొకప్రత్యేకత సంతరించుకుంది. ఆలయ ముఖద్వారంలో ప్రవేశించగానే మొదట లింగ రూపంగాదక్షిణామూర్తి దర్శనమిస్తారు. అనంతరం భిఘ్నేశ్వర స్వామి, అన్నపూర్ణ అమ్మ వారు, నందీశ్వరుడు కొలువుతీరి ఉండడం విశేషం. గర్భగుడిలో ఎంతో పెద్దదిగా పశ్చిమ ముఖంగా శ్రీ భిక్షేశ్వర స్వామి కొలువు తీరి భక్తులకు దర్శనమిస్తుంటారు. బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు వంటి ఎందరో ప్రముఖులు ఈ ఆలయంలోని శ్రీ భిశ్వేశ్వర స్వామిని దర్శించుకుని పునీతులయ్యారు. ఈ సందర్భంగా చాగంటి తన అనేక ప్రవచనాల్లో ఈ ఆలయ ప్రాముఖ్యతను తెలుపుతూ ఎంతో మహిమాన్వితం కలిగిన ఈ ఆలయాన్ని భక్తులు దర్శించుకుంటే వారి జన్మ సార్థకం అవుతుందని తెలిపారు. శివరా త్రి పర్వదినంరోజున అర్ధరాత్రి నిషిదళం పెట్టడానికి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారికి "నిషి" దలాన్ని సమర్పిస్తుంటారు. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఈ ఆలయంలో అర్ధరాత్రి 12 గంటలకు నిషిదలాన్ని సమర్పించడం ఆనవాయితీగా వస్తుంది. శివునికి పంచ ముఖాలు ఉన్నట్లు మంథనిలో కూడా పంచ శివాలయాలు ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. ప్రతి సోమవారం ఈ ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహిస్తారు. శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ బిగ్తేశ్వర స్వామి, గోదావరి నది తీరంలో గల శ్రీ గౌతమేశ్వర స్వామి, శ్రీ శీలేశ్వర - శ్రీ సిద్దేశ్వర స్వామి దేవాలయాల్లో నిత్యం పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. అలాగే గోదావరి తీరంలో శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ సురాభాండేశ్వర స్వామి దేవాలయాల కూడా ఉన్నాయి. శివరాత్రి రోజున భక్తులు పూర్తిగా ఉపవాస దీక్ష ఆచరిస్తూ ఈ శివాలయాల్లోని స్వామివారికి నిషిదలాన్ని సమర్పిస్తూ పునీతులవుతారు.

# చొప్పదండి మాజి ఎమ్మెల్యే దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలిపిన బీ ఆర్ ఎస్ నాయకులు




చొప్పదండి, యదార్థవాధి, ఫిబ్రవరి 25: చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పెళ్లి రోజు సందర్బంగా కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు బూరుగుపల్లి గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ దీవెన దంపతులకు పెళ్లి రోజు శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా స్వీట్ తినిపించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గంగాధర మండల బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మేచినేని నవీన్ రావు, గంగాధర మాజీ సర్పంచ్ మడ్లపెల్లి గంగాధర్, మాజీ సర్పంచ్ నజీర్, గంగాధర మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ సాగి మైపాల్ రావు,ఆకుల మధుసూదన్, దూలం శంకర్ గౌడ్,వివిధ గ్రామాల మాజీ సర్పంచ్ లు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



'అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. రష్యా, ఉక్రెయిన్?ల మధ్య జరుగుతున్న యుద్ధాన్ని ముగించగలరా?' అనే ప్రశ్న సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ఇదే అంశాన్ని ప్రపంచం మొత్తం విస్తృతంగా చర్చిస్తోంది. మరోవైపు ఉక్రెయిన్ యుద్ధాన్ని తమకు అనుకూలంగా అమెరికా ప్రెసిడెంట్? ట్రంప్ ముగించాలని రష్యా ఎంతో ఆశిస్తోంది. కానీ, ట్రంప్ విధించే షరతులతో యుద్ధాన్ని ముగించలేమని ఉక్రెయిన్‌కు తెలుసు. ఉక్రెయిన్ రష్యాపై యుద్ధం చేస్తోందని భావించినందునే యూరప్‌లోని చాలా దేశాలు రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ కోరినట్లుగా ఉక్రెయిన్, రష్యాల మధ్య యుద్ధం ముగుస్తుందో లేదో ముందుగానే అంచనా వేయడం చాలా తొందరపాటు చర్యగా చెప్పవచ్చు. 2,500 సంవత్సరాల క్రితం గొప్ప చైనా తత్వవేత్త సన్ ట్జు ఇలా చెప్పాడు 'యుద్ధం అవసరం లేనిదే గొప్ప విజయం. మీరు యుద్ధానికి వెళితే ఫలితం, ఖర్చు అనిశ్చితంగా ఉంటుంది' అని సన్ ట్జు ఎల్లప్పుడూ చెప్పేవాడు. సరిగ్గా 3 సంవత్సరాల క్రితం, రష్యా ఉక్రెయిన్?పై యుద్ధాన్ని అహంకారంతో ప్రారంభించింది, 15 రోజుల్లో ఉక్రెయిన్ శాంతి కోసం తమను వేడుకుంటుందని చాలా నమ్మకంగా ఉంది. అయితే, రష్యాతోపాటు మొత్తం ప్రపంచం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్?స్కీని తక్కువగా అంచనా వేసింది. ఆయన గొప్ప యుద్ధ నాయకుడిగా ఎదుగుతాడని ఎప్పుడూ అనుకోలేదు. అందుకే, సన్ ట్జు చెప్పింది నిజమే. యుద్ధాలను ఎప్పుడూ ప్రారంభించకండి, ఎందుకంటే మీరు వాటిని నియంత్రించలేరు.

రష్యా–, ఉక్రెయిన్ మధ్య యుద్ధం మూడు : సంవత్సరాలుగా కొనసాగుతోంది. చైనీయులు సన్ ట్జును బాగా గుర్తుంచుకుంటారు. అందుకే, చైనా సాధారణంగా బెదిరింపులు చేస్తుంది. ఇతరులతో యుద్ధాలు చేయిస్తుంది. కానీ, చైనా నేరుగా యుద్ధంలోకి దిగకుండా చాలా జాగ్రత్తగా ఉంటుంది. చరిత్రను పరిశీలిస్తే రష్యన్లు భారీ యుద్ధాలు చేసి ఓటమిపాలయ్యారు. 1905లో రష్యా జపాన్‌పై పోరాడటానికి ఒక భారీ నావికాదళాన్ని పంపింది. జపాన్ వెనుకబడిన ఆసియా దేశంగా భావించింది. జపాన్?పై సులభంగా గెలుస్తుందని రష్యా అతిగా విశ్వసించింది. కానీ, యుద్ధంలో రష్యా ఒక్క రోజులోనే ఓటమిపాలైంది. ఈ ఓటమి రష్యన్ చక్రవర్తికి తీవ్ర అవమానం కలిగించింది. చివరికి ఆ చక్రవర్తి పదవిని కూడా కోల్పోయాడు. 1979లో రష్యా భారీ సైన్యంతో అఫ్గనిస్తాన్‌పై దాడి చేసింది. చివరకు రష్యా ఓటమిని అంగీకరించి 1989లో అఫ్గాన్? నుంచి పారిపోయింది. 1989లో రష్యాపై ఆఫ్ఘనిస్తాన్ ఓటమి చివరికి రష్యాలో కమ్యూనిస్ట్ ప్రభుత్వం పతనానికి దారితీసింది. అయినప్పటికీ, అలాంటి జ్ఞాపకాలు ఉన్నప్పటికీ, రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్?పై యుద్ధాన్ని ప్రారంభించాడు.

ఉక్రెయిన్ యుద్ధ నేపథ్యం : 2022లో రష్యాతో పోరాడటానికి ఉక్రెయిన్ అమెరికాతోపాటు యూరప్ మద్దతును పొందింది. ఉక్రెయిన్‌కు ఇంత మద్దతు లభిస్తుందని రష్యా ఎప్పుడూ ఊహించలేదు. ఉక్రెయిన్ రష్యాపై గెలవకపోయినా అది మాత్రం ఓడిపోలేదు. జనవరి 2025లో ట్రంప్ అధ్యక్షుడయ్యే వరకు అమెరికా ఆయుధాలు, డబ్బుతో ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చింది. కానీ, ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత అమెరికన్ విధానాన్ని మార్చాడు. రష్యా ఆక్రమించిన భూమిలో రష్యా కొనసాగడానికి ఉక్రెయిన్ అంగీకరించాలని ట్రంప్ డిమాండ్ చేశాడు. ఇది యుద్ధం నుంచి గౌరవంగా బయటపడాలనుకునే రష్యాకు గొప్ప ఉపశమనం కలిగించింది. ఉక్రెయిన్‌కు సహాయం చేయడానికి యూరోపియన్ దేశాలు ఐక్యమయ్యాయి. నేటికీ, ఉక్రెయిన్‌కు మద్దతు ఇవ్వడంలో యూరప్ ఐక్యంగా ఉంది.

ట్రంప్ అండ్? ఉక్రెయిన్ వార్?: అమెరికా ఉక్రెయిన్‌కు అత్యధిక డబ్బు ఇస్తున్నందున, అమెరికా డిమాండ్ చేస్తే ఉక్రెయిన్ స్వయంగా యుద్ధాన్ని ఆపివేస్తుందని ట్రంప్ భావించారు. ఉక్రెయిన్ తన భూములను రష్యా ఆక్రమించడాన్ని అంగీకరించాలని కూడా ట్రంప్ డిమాండ్ చేశారు. అయితే, ఉక్రెయిన్, జెలెన్?స్కీ ట్రంప్‌తో ఏకీభవించకపోవచ్చు. ట్రంప్ డిమాండ్లు అంగీకరించడం ఉక్రెయిన్‌కు అసాధ్యం. వారు ట్రంప్ డిమాండ్లకు అంగీకరిస్తే, లక్షలాది మంది ఉక్రెయిన్? ప్రజలు ప్రాణాలను కోల్పోవడం, ఉక్రెయిన్ విధ్వంసానికి పరిష్కారం తదితర అంశాలపై సమాధానం చెప్పాలి. గత వారంలో, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ట్రంప్ డిమాండ్లకు వ్యతిరేకంగా లొంగిపోతారని భావించిన ట్రంప్.. జెలెన్‌స్కీ నుంచి ఈ వైఖరిని ఊహించలేదు. ఒకవేళ జెలెన్?స్కీ యూరోపియన్ మద్దతు పొందడంలో విజయం సాధిస్తే, రష్యా, ఉక్రెయిన్ యుద్ధం మునుపటి కంటే పెద్దదిగా మారుతుంది.

బహిరంగ నిర్ణయాలు ట్రంప్‌కే నష్టం: జెలెన్‌స్కీ ట్రంప్ పట్ల తన వైఖరిని మార్చుకున్నాడు. అంతకుముందు ఆయన ట్రంప్ పట్ల గౌరవంగా ఉండేవాడు. జెలెన్?స్కీ ట్రంప్ పట్ల నిర్లక్ష్య వైఖరిని ప్రదర్శిస్తున్నాడు. ఇది ట్రంప్ ఎన్నడూ ఊహించలేదు. జెలెన్‌స్కీ చివరికి అమెరికా వైఖరిపై దాడి చేస్తే అది ట్రంప్‌కు అవమానకరం అవుతుంది. ప్రపంచంలో ఇమేజ్ చాలా ముఖ్యం. ఉక్రెయిన్ శాంతి చర్యలకి ట్రంప్ తొందరపడ్డాడు. జెలెన్‌స్కీ లొంగిపోతాడని ట్రంప్ అతి నమ్మకంతో ఉన్నాడు. అలా జరగకపోతే ట్రంప్ ప్రతిష్టను కోల్పోతాడు. అంతేకాదు, భవిష్యత్తులో ఆయన ఇబ్బందులను ఎదుర్కొంటాడు. ఎందుకంటే ప్రజలు ట్రంప్‌ను సీరియస్‌గా పరిగణించరు. ట్రంప్ చాలా శక్తిమంతమైన రాజకీయ నాయకుడు. కానీ, ట్రంప్ అర్థం చేసుకోని విషయం ఏమిటంటే, దౌత్యాన్ని బహిరంగంగా అరుపులు, హెచ్చరికల ద్వారా కాకుండా చాలా జాగ్రత్తగా నిర్వహించాలి. జెలెన్‌స్కీ ట్రంప్‌పై తిరుగుబాటు చేస్తే, ట్రంప్ ఒక జోకర్ అవుతాడు.

జెలెన్‌స్కీను తక్కువగా అంచనా వేయొద్దు: ట్రంప్ డిమాండ్లకు ఉక్రెయిన్, జెలెన్‌స్కీలొంగిపోవాల్సి వస్తుందనేది సాధారణ అభిప్రాయం. కానీ, రోజులు గడిచేకొద్దీ అది జరిగేలా కనిపించడం లేదు. ట్రంప్ యూరోపియన్ దేశాలను నియంత్రించలేకపోవచ్చు. యుద్ధాన్ని కొనసాగించడానికి వారు జెలెన్‌స్కీ కు మద్దతు ఇవ్వవచ్చు. అలా జరిగితే అది రష్యా, ట్రంప్‌కు పెద్ద ఓటమి. జెలెన్‌స్కీ లేదా ఉక్రెయిన్‌ను తక్కువ అంచనా వేయడం ప్రమాదకరమని ఇటీవలి చరిత్ర చూపించింది. జెలెన్‌స్కీ యూరప్‌అండతోయుద్ధాన్ని కొనసాగించి ట్రంప్‌ను మించిపోతే, రష్యా, అమెరికా రెండూ ప్రతిష్టను కోల్పోయాయని అర్థం. అయితే, ట్రంప్ ఒక తెలివైన వ్యాపారవేత్త. జెలెన్?స్కీ తనను అవమానిస్తాడని ట్రంప్ భావిస్తే, ఉక్రెయిన్ యుద్ధంపై ఆయన తన వైఖరిని మార్చుకోవచ్చు. ట్రంప్‌తో ఏదైనా సాధ్యమే. ట్రంప్ ఎప్పుడైనా మారవచ్చని రష్యన్లకు కూడా తెలుసు. సన్ ట్జు చెప్పినట్లుగా 'యుద్ధాలు సులభంగా ప్రారంభించకూడదు'. ఉక్రెయిన్ యుద్ధం ఇలాగే కొనసాగితే, పెద్దగా నష్టపోయేది డోనాల్డ్ ట్రంప్. ట్రంప్ తనకు తాను సృష్టించుకున్న సమస్య నుంచి బయటపడటానికి ఒక పరిష్కార మార్గాన్ని కనుక్కోవాల్సి ఉంటుంది.

గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: తెలంగాణ రాష్ట్రాన్ని సాధించింది గులాభీ జెండా... తెలంగాణ శ్రేయస్సే లక్ష్యంగా పనిచేసింది తొలి సిఎం కేసీఆర్ ... బి. ఆర్ ఎస్ శ్రేణులు గులాబీ పార్టీ పటిష్టత గెలుపే లక్ష్యంగా పనిచేయాలని భారత రాష్ట్ర సమితి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షుడు, రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. మంగళవారం గోదావరిఖని పట్టణంలోని మార్కండేయ కాలనీలో బిఆర్ఎస్ రామగుండం నియోజకవర్గం విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోరుకంటి చందర్ టిఆర్ఎస్ శ్రేణులు ఉద్దేశించి మాట్లాడారు.... అబద్దాల హామిలతో గద్దెనెక్కినా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. రాబోయే రోజులు మనవే నని....గులాబీ శ్రేణులు వ్యూహాత్మకంగా ముందుకు సాగాలని చందర్. కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎన్ని ఇబ్బందులకు గురిచేసిన టిఆర్ఎస్ లోనే కొనసాగుతున్న శ్రేణు ల నిబద్ధత ఎంతో గొప్పదన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని విమర్శించారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదని, కాంగ్రెస్ మోసపూరిత హామీలను గ్రామ గ్రామాన ప్రతి ఇంటికి వివరించాల్సిన అవసరం ఉందని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రతి పల్లెలో గులాబీ శ్రేణులు కలియతిరగాలని, బిఆర్ఎస్ గెలుపు లక్ష్యంగా పనిచేయాలని చెప్పారు. రాష్ట్ర సాధన ఉద్యమమే లక్ష్యంగా తాము పని చేశామని అయితే పదవుల కోసం మాత్రం ఉద్యమంలో తిరగ లేదని చెప్పారు. పదవులే ప్రధానంగా, హోదలే లక్ష్యంగా ఉద్యమ పార్టీలో తిరగడం సాధ్యం కాదని పేర్కొన్నారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో ప్రజాక్షేత్రంలో టిఆర్ఎస్ శ్రేణులు తీసుకోవాల్సిన అంశాలు, భవిష్యత్ కార్యాచరణ పై నేతలు, శ్రేణులతో కోరు కంటి చందర్ సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలోఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు మాజీ జడ్పిటీసీ అముల నారాయణ మాజీ కార్పోరేటర్లు పెంట రాజేష్ పాముకుంట్ల భాస్కర్ కుమ్మరి శ్రీనివాస్ గాధం విజయ కల్వచర్ల కృష్ణ వేణీ బాదె అంజలి ముదాం శ్రీనివాస్ గోపు అయులయ్య నడిపెల్లి మురళీధర్ రావు యాదవ్ అచ్చ వేణు నూతి తిరుపతి రాకం వేణు జె .వి.రాజు, బోడ్డు రవీందర్,బోడ్డుపల్లి శ్రీనివాస్ కాల్వ శ్రీనివాస్ చెలకలపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ కన్నూరి సతీష్ కుమార్ కొలిపాల మధుకర్ రెడ్డి బండారి ప్రవీన్ ఆర్శనపల్లి శ్రీనివాస్ తుంగపిండి సతీశ్ మెరుగు పోశం జక్కుల తిరుపతి మామిడాల ప్రభాకర్ కొల లత పిల్లి రమేష్, తోట వేణు మేడి సదానందం,బోబ్బలి సతీష్కుడుదుల శ్రీనివాస్,మాదాసు రామమూర్తి నిట్టూరి రాజు మహేందర్ ఆవునూరి వెంకటేష్ కొడి రామకృష్ణ చల్లా రవీందర్ రెడ్డి ఆడప శ్రీనివాస్ , సత్యం సట్టు శ్రీనివాస్ వీరాలాల్ నీరటి శ్రీనివాస్ ప్రశాంత్ ముదిరాజ్ యాసర్ల తిమ్మెతి ముద్దసాని సంధ్యా రెడ్డి కిరణ్ రామారాజు స్వప్న తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగంలో చేసిన కృషికి రైతు మల్లారెడ్డికి అవార్డు




పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: మండలంలోని కాసులపల్లి గ్రామానికి చెందిన రైతు ఎర్రం మల్లారెడ్డికి వ్యవసాయం, అనుబంధ కార్యకలాపాల రంగంలో చేసిన కృషికి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ 2024-25 సంవత్సరానికి ఇన్నోవేటివ్ ఫార్మర్ పురస్కారం అందుకున్నాడు. ఈ నెల 22న ఢిల్లీ లోని పూస కృషి విజ్ఞాన మేళ లో భారత వ్యవసాయ పరిశోధన సంస్థ, ఢిల్లీ డైరెక్టర్ శ్రీనివాస రావు చేతుల మీదుగా ఈ పురస్కారం అందుకున్నాడు. ఈ పురస్కారం అందుకోవడం పట్ల వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు మల్లారెడ్డిని అభినందించారు.

## గోదావరి లో భక్తుల పుణ్య స్నానాల కు కెమికల్, మురికి నీళ్ళే గతా?

**శివరాత్రి పండుగ ఏర్పాట్లు పట్టించుకోని ప్రభుత్వం, నగర పాలక సంస్థ అధికారులుకనీసం సింగరేణి సంస్థ అయిన పట్టించుకోవాలి నది ఒడ్డున ఉన్న శివుని భారీ విగ్రహానికి రంగులు వేయాలని డిమాండ్.. మద్దెల దినేష్.**

గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: రాత్రి పండుగ సందర్భంగా గోదావరి నది లో పుణ్య స్నానాలు చేసేందుకు వచ్చే భక్తులకు కెమికల్, మురికి నీరే గతా అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ ఒక ప్రకటన లో రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారుల ను ప్రశ్నించారు. ఈ నెల 26 న జరిగే శివరాత్రి పండుగ సందర్భంగా రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు పుణ్య స్నానాలు చేసేందుకు వస్తారని, వారు స్నానాలు చేసేందుకు నదిలో నీరు లేదని, పూర్తిగా ఎండిపోయి ఉందని, భక్తుల సౌకర్యార్థం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రభుత్వాన్ని, అధికారులను ప్రశ్నించారు. కనీసం షవర్స్ కూడా ఇంత వరకు ఏర్పాటు చేయలేదని ఆయన ఆరోపించారు. భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా రాష్ట్ర ప్రభుత్వం సంబంధిత అధికారులు స్పందించి వెంటనే ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా నది ఒడ్డున ఉన్న శివుని భారీ విగ్రహానికి రంగులు వేసి సుందరంగా తీర్చి దిద్దడం లో అధికారుల నిర్లక్ష్యం ఉందని ఆయన ఆరోపించారు, వెంటనే అట్టి విగ్రహానికి రంగులు వేసి గోదావరి తీరాన ఉన్న చెత్త చెదారాన్ని తొలగించి భక్తులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు.

# ఏపీకి టెస్లా కంపెనీ

విజయవాడ, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: ప్రపంచ ప్రఖ్యాత గాంచిన టెస్లా కంపెనీ ఆంధ్రప్రదేశ్ కు వచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో టెస్లా కంపెనీ ఎలాన్ మస్క్ తో సమావేశమయినప్పుడు భారత్ కు వచ్చేందుకు అంగీకారం కుదిరింది. అయితే న్యూ ఢిల్లీ, ముంబయిలో టెస్లా కంపెనీ కార్యాలయాలను ప్రారంభించడమే కాకుండా అందుకు అవసరమైన సిబ్బందిని కూడా నియమించేందుకు టెస్లా కంపెనీ సిద్ధమయింది. ఢిల్లీతో పాటు ముంబయిలో తొలుత షోరూంలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అయితే టెస్లా కంపెనీ వాహనాల తయారీ పరిశ్రమ ఎక్కడ ఏర్పాటు చేస్తుంది చెప్పలేదు. అందుకోసం మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి అయితే ఎలాన్ మస్క్ మదిలో ఆంధ్రప్రదేశ్ లో ఏర్పాటు చేయడంపై సానుకూలతగా ఉన్నారని చెబుతున్నారు. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలతో పాటు ఇప్పటికే అనంతపురంలో కియా పరిశ్రమ కార్ల ఉత్పత్తిని తయారు చేస్తూ గణనీయమైన ప్రగతిని సాధించింది. అనంతపురం జిల్లాలో ఉన్న ఈ పరిశ్రమ కు దగ్గరలోనే బెంగళూరు ఉండటంతో కార్ల రవాణా కూడా సులువుగా మారనుంది. అనేకచోట్లకు కార్గో విమానాల ద్వారా పంపేందుకు సులువుగా మారింది. దీంతో పాటు చిత్తూరు జిల్లాలోని శ్రీసిటీని కూడా పరిశీలనలో ఉందంటున్నారు. ఇది తమిళనాడుకు దగ్గరగా ఉండటం, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు, సముద్రం ద్వారా కార్లను పంపే సౌకర్యం ఉండటంతో దీనిని కూడా పరిశీలస్తున్నారని తెలిసింది. అయితే దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అయితే చంద్రబాబు ఈ విషయంలో రెండడుగులు ముందుకు వేసి టెస్లా కంపెనీని ఏపీకి తెచ్చేందుకు అన్ని రకాల ప్రయత్నిస్తున్నారు. పొలిటికల్ లాబీయింగ్ తో పాటు తనకున్నఅనుభవాన్నిజోడించి టెస్లా కంపెనీని ఏపీకి తీసుకు వచ్చి ప్రత్యర్థుల నోళ్లను మూయించాలని భావిస్తున్నారు. గత ఏడాది అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేశ్ కూడా టెస్లా సీఎఫ్ఓవైభవ్ తనేజాకు ఏపీలో సానుకూలపరిస్థితులు వివరించారు. ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. టెస్లా అధినేత ఎలాన్ మస్క్ తో సంబంధాలున్న వారందరితో పెద్దయెత్తున లాబీయింగ్ చేయించేందుకు సిద్ధపడుతున్నారు. స్లా ఎలక్ట్రిక్ వాహనాల తయారీ ప్లాంట్ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా కృషిచేస్తున్నట్లు ఎకనమిక్ టైమ్స్ తన కథనంలో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక అభివృద్ధి బోర్డు ఆంధ్రప్రదేశ్‌ను టెస్లాకు అనువైన గమ్యస్థానంగా మార్చుతున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పోర్టుల అనుసంధానం, భూమి లభ్యత.. టెస్లా ప్లాంట్ ఏర్పాటుకు ఉపయోగపడతాయని ఏపీ ప్రభుత్వం తెలియజేసినట్లు సమాచారం. మరోవైపు 2024 అక్టోబర్‌లోనే టెస్లా కంపెనీతో ఏపీ ప్రభుత్వం చర్చలు ప్రారంభించింది. అప్పట్లో అమెరికాలో పర్యటించిన మంత్రి నారా లోకేష్ టెస్లా సీఎఫ్‌వో వైభవ్ తనేజాతో భేటీ అయ్యారు. ఈ విషయంపై చర్చించారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎలాన్ మస్క్ భేటీతో ప్లాంట్ ఏర్పాటు అంశం మరోసారి తెరపైకి వచ్చింది.మరోవైపు టెస్లా కంపెనీని ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం పలు ప్రోత్సాహకాలు ఆఫర్ చేసినట్లు తెలిసింది. అవసరమైన భూమిని సైతం అందించేందుకు సిద్ధమైనట్లు సమాచారం. అయితే టెస్లా కంపెనీ తొలుత కార్ల దిగుమతిపైనే ఫోకస్ పెట్టినట్లు సమాచారం. ఆ తర్వాతే పూర్తి స్థాయి తయారీ ప్లాంట్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. మరి ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చొరవ ఏ మేరకు వర్కవుట్ అవుతుంది.. టెస్లా కంపెనీ ఏపీకి వస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. మరోవైపు ఏపీలో ఇప్పటికే కియా కార్ల పరిశ్రమ ఏర్పాటైన సంగతి తెలిసిందే. అనంతపురం జిల్లాలో కియా కార్ల ప్లాంట్ ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్ నుంచి ఇప్పటికే కార్ల ఉత్పత్తి, అమ్మకాలు కూడా జరుగుతున్నాయి.నిజంగా ఏపీ టెస్లాకు వస్తే మాత్రం చంద్రబాబు అధికారం చేపట్టిన తొలి ఏడాది పెట్టుబడుల రంగంలో అద్భుతమైన ప్రగతిని సాధించినట్లే. ఈ విషయం నేషనల్ మీడియాలో కూడా రావడంతో ఇతర రాష్ట్రాల సీఎంలు అప్రమత్తమయ్యారు




## మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే దేశాభివృద్ధి



జయశంకర్/భూపాలపల్లి, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: మహిళా ఆర్థిక సాధికారాత ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హల్ లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిబ్రవరి 24 నుండి 28 వరకు నిర్వహిస్తున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవ మహిళా సాధికారత పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళాసాధికారత కుటుంబానికితద్వారా దేశాభివృ ద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ప్రతి. కుటుంబంలో ఆర్థిక ప్రగతి కనబడాలంటే ప్రతి ఒక్కరు తప్పని సరిగా పొదుపును పాటించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి, వివిధ బ్యాంకుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

అరుదుగా కనిపించే ఈ వ్యాధి బాధితుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నది. వయసుతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారినీ ఇది కుదిపేస్తున్నది. రోగి చూడ్డానికి ఆరోగ్యంగానే కనిపిస్తాడు. వైద్య పరీక్షల్లో వైటల్స్ నర్వ్, బీపీ తదితరాలు అన్నీ సాధారణంగానే ఉంటాయి. అయినప్పటికీ రోగి చాలా బలహీనంగా, అశక్తుడిగా మారతాడు. కాళ్లూ, చేతులు, మెడ కండరాలతోపాటు%ి% ఒకోసారి తలలోని కండరాలూ అచేతనంగా మారడంతో కళ్లు కూడా మూసుకోలేని స్థితికి చేరుకుంటాడు. జీబీఎస్ పాత రోగమే. పైగా ఇది అంటువ్యాధి కూడా కాదు. ఒకరి నుంచి ఇంకొకరికి సోకే అవకాశం ఏమాత్రం లేదు. ఇది నాడులకు సంబంధించిన ఆటో ఇమ్యూన్ వ్యాధి. ఇందులో 4 వేరియంట్లు ఉంటాయి. అవి%ి% 1. ఏఐడీపీ, 2. ఏఎంఏఎన్, 3. ఏఎంఎస్ఏఎన్, 4. ఎంఎఫ్ఎస్. అయితే, వీటిలో కూడా ఏఐడీపీ వేరియంట్ మాత్రమే ఎక్కువమందిలో కనిపిస్తున్నది. ప్రస్తుతం దేశంలో నమోదవుతున్న కేసుల్లో కూడా ఈ వేరియంటే ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ప్రస్తుతం జీబీఎస్ రోగుల్లో దేశవ్యాప్తంగా రెండు మూడు మరణాలు కూడా సంభవించడంతో వైద్య, ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా అలజడి సృష్టిస్తున్న గులియన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) రావడానికి గల కారణాలేంటి? వ్యాధిని ఎలా గుర్తించాలి? అందుబాటులో ఉన్న చికిత్స పద్ధతులేంటి? తదితర అంశాల గురించి అవలోకనం చేసుకుందాం.

1. ఏఐడీపీ (ఎక్యూట్ ఇన్‌ఫ్లమెటరీ డీమైలినేటింగ్ పాలిన్యూరోపతి): ఈ వేరియంట్ సాధారణంగా ఎక్కువమందిలో కనిపిస్తున్నది. దీనివల్ల కండరాలు చచ్చుబడిపోతాయి. శరీరంలో ఉన్న ఇమ్యూన్ మెకానిజం దెబ్బతిని ఇన్‌ఫ్లమేషన్ వస్తుంది. దీంతో నాడీకణాలకు తొడుగులా ఉండే మైలిన్ పొర దెబ్బతింటుంది. మైలిన్ పొర విద్యుత్ ప్రచోదనాలను ఒక నాడి నుంచి మరో నాడికి చేరవేస్తుంది. ఇన్‌ఫ్లమేషన్ వల్ల ఈ మైలిన్ పొర దెబ్బతింటుంది. 'కాంపైలోబ్యాక్టర్' అనే బ్యాక్టీరియా గ్యాస్ట్రో ఎంటరైటిస్‌కు కారణమవుతుంది. చాలామంది జీబీఎస్ బాధితుల్లో 'కాంపైలోబ్యాక్టర్' ఉన్నట్టు నిర్ధారణ జరిగింది. కాకపోతే, ఈ బ్యాక్టీరియా వల్లనే జీబీఎస్ వస్తుందనేది మాత్రం ఎక్కడా రుజువు కాలేదు.

2. ఏఎంఏఎన్ (ఎక్యూట్ మోటార్ యాగ్జోనల్ న్యూరోపతి అమాన్) ఇది కూడా ఎవరిలోనైనా రావచ్చు. దీనికి కూడా ప్రత్యేక కారణం లేదు. 3. ఏఎంఎస్ఏఎన్ (ఎక్యూట్ మోటార్ సెన్సరీ యాగ్జోనల్ న్యూరోపతి): ఇందులో తీవ్రత ఎక్కువగా ఉంటుంది. రోగి కోలుకునే కూడా మార్పులు కనిపిస్తాయి. ముఖ్యంగా ఈ వేరియంట్‌లో రోగి ఊపిరితిత్తుల్లోని నాడులు పక్షవాతానికి గురై, శ్వాస తీసుకోవడం ఇబ్బందికరంగా మారుతుంది. ఫలితంగా రోగి మరణించే ప్రమాదం



పొంచి ఉంటుంది.

4. ఎంఎఫ్ఎస్ (మిల్లర్ ఫిషర్ సింద్రోమ్): ఈ వేరియంట్‌లో కంటిచూపు కూడా దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఈ వేరియంట్‌కు గురైన రోగులు తూలుతూ నడుస్తారు. కంటిలో కండరాలు కూడా ఆఫ్తాల్మో ప్లీజియాకు గురవుతాయి. దీనివల్ల బొమ్మ రెండుగా కనిపిస్తుంది. కనుగుడ్డు కదలదు. ఇవన్నీ చాలా అరుదు.

వీరిలో ఎక్కువగా: జీబీఎస్ రావడానికి కచ్చితమైన కారణాలంటూ ఏమీ లేవు. ఈ రుగ్మత పుట్టిన 3 నెలల వయసు నుంచి ఇతర అన్ని వయసుల వారికీ వస్తుంది. కానీ, ఎక్కువగా 30 45 ఏండ్ల మధ్య, 50 65 ఏండ్ల మధ్య వయసు వారిలో జీబీఎస్ ఎక్కువగా కనిపిస్తుంది. అంతేకాకుండా ఎక్కువ శాతం వరకు డయేరియా, శ్వాస సంబంధ ఇన్ఫెక్షన్లు వచ్చిపోయిన రెండు నుంచి నాలుగు వారాల తర్వాత జీబీఎస్ బాధించే అవకాశాలు ఎక్కువ. స్త్రీలతో పోలిస్తే పురుషుల్లో ఈ సమస్య కొంత ఎక్కువగా కనిపిస్తుంది. పురుషులు బయట తిరగడం, ఇన్ఫెక్షన్లకు గురవడం వంటివి కారణాలుగా కనిపిస్తాయి.

రుతువు మార్పుతో: సాధారణంగా చలికాలం నుంచి ఎండకాలానికి, ఎండకాలం నుంచి వానకాలానికి మారిన సమయంలో జీబీఎస్ వచ్చే అవకాశాలు ఎక్కువ. అయితే, ఇది ఎప్పుడైనా రావచ్చనే విషయం గుర్తుంచుకోవాలి. కాకపోతే రుతువు మారినప్పుడు వచ్చే ముప్పు అధికంగా ఉంటుంది. జీబీఎస్ రోగి నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. నాడులు మన శరీర అవయవాలకు విద్యుత్ కనెక్షన్లలా పనిచేస్తాయి. ఒక్కసారి నాడులు దెబ్బతినగానే విద్యుత్ ప్రసారంలో అంతరాయం ఏర్పడుతుంది. ఫలితంగా సంబంధిత అవయవాలు గానే మనం పరిస్థితులకు అనుగుణంగా కాళ్లు, చేతులతోపాటు అన్ని అవయవాలనూ కదిలిస్తుంటాం. ఈ నాడులపై 'మైలిన్' అనే పొర ఉంటుంది. ఈ పొర ద్వారానే కదలికలకు సంబంధించిన సమాచారమంతా విద్యుత్ సిగ్నల్స్ ద్వారా వెళ్తూ, వస్తూ ఉంటుంది. వీటి ఆధారంగానే మన కండరాలు కదులుతుంటాయి. మైలిన్ ధ్వంసమైనప్పుడు విద్యుత్ సిగ్నల్స్ ఆగిపోతాయి. దీంతో నాడులు దెబ్బతిని అవయవాలు పనిచేయడం మానేస్తాయి.

సకాలంలో చికిత్స: మైలిన్ పొర దెబ్బతినడంతో మొదటగా పొడవైన నాడులు దెబ్బతిని పనిచేయడం మానేస్తాయి. అందుకే, ఈ రుగ్మత వచ్చిన వెంటనే పొడవుగా ఉండే కాలి నరాలు ప్రభావితం అవుతాయి. ఫలితంగా జీబీఎస్ సింద్రోమ్‌లో మొట్టమొదట కాళ్లు చచ్చుబడిపోవడం కనిపిస్తుంది. ఆ తర్వాత అది క్రమంగా పైకి పాకుతున్నట్టుగా అనిపిస్తుంది. అంటే%ి% వీపు, చేతులు, మెడ కండరాలు, చివరగా ముఖ కండరాలు ప్రభావితమవుతాయి. ఇలా రోగి శరీరం పూర్తిగా అచేతనమైపోతుంది. రెండు కాళ్లూ, రెండు చేతులూ చచ్చుబడిపోయినట్టుగా ఉంటాయి. అయినప్పటికీ రోగి శరీరంలో ప్రధాన అవయవాలన్నీ సక్రమంగానే పనిచేస్తుంటాయి. అయితే, బాగానే ఉన్నాం కదా అని వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే మాత్రం ఛాతీ కండరాలు, ఊపిరితిత్తులను పనిచేయించే డయాఫ్రమ్ కండరాలు కూడా ప్రభావితమవుతాయి. దాంతో ఊపిరి తీసుకోవడం కష్టమవుతుంది. అప్పుడు వెంటిలేటర్ అవసరం పడుతుంది. దీంతోపాటు గొంతు కండరాలు సైతం ప్రభావితం కావడంతో మాట్లాడటం, మింగడం కష్టమైపోతాయి.

వైరస్ దాడిచేస్తే!: జీబీఎస్ ఒక ఆటో ఇమ్యూన్ వ్యాధి. సాధారణంగా ప్రతీ వైరస్ చుట్టూ ప్రొటీన్లు ఉంటాయి. ఏదైనా వైరస్ ఎవరి శరీరంలోనైనా ప్రవేశించినప్పుడు రోగ నిరోధక వ్యవస్థ ప్రతిస్పందిస్తుంది. వైరస్‌పై ఉండే ప్రొటీన్లపై దాడిచేస్తుంది. ఆ వైరస్‌ను చంపేస్తుంది. ఈ క్రమంలో రోగ నిరోధక వ్యవస్థ (ఇమ్యూనిటీ) రోగి శరీరంలో నాడులపై ఉండే ప్రొటీన్లను వైరస్‌కు సంబంధించిన శత్రు ప్రొటీన్లుగా భావిస్తుంది. అలా వాటిపై దాడికి దిగుతుంది. దీనివల్ల నాడులపైన ఉండే 'మైలిన్' పొర దెబ్బతింటుం ది. దాంతో ఈ విద్యుత్ సిగ్నళ్ల ప్రసారానికి అంతరాయం ఏర్పడు తుంది. కండరాలు తమ కదలికలను కోల్పోతాయి. ఫలితంగా రోగి అచేతనంగా మారిపోతాడు. కొన్నిచోట్ల నాడులపై మైలిన్ పొర ఉండదు.అలాంటి ప్రదేశంలో ఆటో ఇమ్యూన్‌దాడి జరిగినప్పుడు వివిధ రకాల జీబీఎస్ వేరియంట్లు అభివృద్ధి చెందే ప్రమాదం ఉంటుంది.

వ్యాధి లక్షణాలు: బలహీనత. చేతులతో వస్తువులు పట్టుకోలేకపోవడం. కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు, మొద్దుబారడం.మెడ, ముఖ కండరాలు బలహీనపడతాయి. ఆహారం నమలడం, కళ్లు తెరవడం ఇబ్బందిగా మారతాయి. ఊపిరి తీసుకోలేరు. ఆహారం మింగలేరు, మెడ కదపలేరు. లేచి నిల్చోలేరు. మలమూత్ర విసర్జన చేయలేకపో వడం. గుండె కొట్టుకునే రేటుతోపాటు రక్తపోటు కూడా పెరుగుతుం ది. మూత్ర విసర్జనపై అదుపు కోల్పోతారు. తూలుతూ నడుస్తారు.

అనర్థాలు: జీబీఎస్ తీవ్రమైతే శ్వాస సమస్య తలెత్తుతుంది. అప్పుడు మెకానికల్ వెంటిలేటర్ పెట్టాల్సి వస్తుంది. మెకానికల్ వెంటిలేటర్ వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. వెంటిలేటర్‌పై ఉండటం వల్ల కదలికలు లేక కాళ్లలో బ్లడ్ క్లాట్స్, గుండెపై దుష్ప్రభావం పడుతుంది. ఎక్కువకాలం బెడ్‌పై ఉండటం వల్ల చర్మంపై పుండ్లు ఏర్పడతాయి. ఇన్ఫెక్షన్లు ఎక్కువవడం వల్ల సెప్సిస్ వచ్చి ప్రాణాంతకంగా మారుతుంది. ఇన్ఫెక్షన్ రక్తంలోకీ వచ్చేస్తుంది. అటానమిక్ నర్వస్ సిస్టం (స్వయం చాలక నాడీ వ్యవస్థ) పైనా ప్రభావం పడుతుంది. దీనివల్ల గుండె పనితీరు, బీపీలో హెచ్చుతగ్గులు ఉంటాయి. నిర్ధారణ పద్ధతులుతొలుత సాధారణ రక్తపరీక్ష చేసి అందులో పొటాషియం, కాల్షియం స్థాయులను, క్రియాటినిన్ స్థాయిని పరిశీలిస్తారు. అన్నీ సక్రమంగా ఉంటే నర్వ్ కండక్షన్ పరీక్షల ద్వారా జీబీఎస్‌ను నిర్ధారణ చేస్తారు. అయితే, ఈ పరీక్ష ద్వారా వ్యాధి తీవ్రతను కచ్చితంగా చెప్పలేం. కొన్నిసార్లు వెన్ను నుంచి నీరు తీసి చేసే సెరెబ్రో స్పైనల్ ఫ్లూయిడ్ (సీఎస్ఎఫ్) పరీక్ష కూడా అవసరం కావచ్చు. రోగ లక్షణాల ఆధారంగా క్లినికల్ పరీక్షలు నిర్వహిస్తారు.

నర్వ్ కండక్షన్ స్టడీ: దీనిలో రోగి నాడులపై విద్యుత్ ప్రసారం చేస్తారు. ఈ పరీక్షలో నాడుల పనితీరు తెలుసుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో ఈ పద్ధతిలో సమస్యను సరిగ్గా నిర్ధారించలేం. అందువల్ల లక్షణాల ఆధారంగా చికిత్స ఇవ్వాల్సి ఉంటుంది.

ఇమ్యునోగ్లోబ్యులిన్ చికిత్స: శరీరం బరువు ఆధారంగా మోతాదు నిర్ణయించి ఐదు రోజులపాటు ఇమ్యునోగ్లోబ్యులిన్ ఇంజెక్షన్లను ఇవ్వడం ఒక రకమైన చికిత్స. ఇవి శరీరంలోని యాంటీబాడీస్ మనకు వ్యతిరేకంగా పనిచేయకుండా అడ్డుకుంటాయి. అంటే యాంటీబాడీస్‌ను బ్లాక్ చేస్తాయి. తద్వారా నాడుల మీద ఉండే మైలిన్ పొర మరింత ధ్వంసం కాకుండా నివారిస్తాయి.

---

# మద్యం సిండికేట్ చీకటి వ్యాపారం పై ధ్వజం



**ఉద్యమకారులను కొనేస్తున్నారు**
**మద్యం లైసెన్స్ దారులు ఏమయ్యారు**
**పెసచట్టం గొంతు పిసికిన అధికారులు**
**ఏజెన్సీ చట్టాలు ఆదివాసులకు రక్షణ కవచాలకు**
**తూట్లు పొడుస్తున్నారు**
**కంగాల రమణ కుమారి**

భద్రాద్రి/ కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: భద్రాచలం కారు చీకట్లు కమ్ముకున్న మద్యం చీకటి వ్యాపారంపై మహాజన సమితి ఆదివాసి మహిళా రాష్ట్ర కన్వీనర్ కంగాల రమణకుమారి ఓ ప్రకటనలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం సిండికేట్ వ్యాపారుల ఆగడాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని ఆమె మండిపడ్డారు. ఏజెన్సీలో మద్యం సిండికేట్ చీకటి వ్యాపారం చట్ట విరుద్ధమని తక్షణమే విరమించుకోవాలని ఆమె మద్యం సిండికేట్ మాఫియా ను హెచ్చరించారు. మద్యం టెండర్లు తక్షణమే రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. చట్ట ప్రకారం మద్యం టెండర్లు లైసెన్సును పొందిన ఆదివాసి వ్యాపారులు మద్యం నిర్వహించట్లేదని గిరిజనేతర అగ్రవర్ణ ఆధిపత్య కులాలు చట్టాన్ని ఉల్లంఘించి మద్యం వ్యాపారం నిర్వహిస్తున్నదనీ ఇది సరైన విధానం కాదని ఆమె హితవు పలికారు. చట్ట ఉల్లంఘన వలన బడుగు బలహీన వర్గాల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆమె ఉద్ఘాటించారు. పెస చట్టం ప్రకారం మద్యం వ్యాపారం గిరిజనులే చేయాలని గ్రామ సభ ఆమోదంతో మద్యం వ్యాపారం కొనసాగాలని అలా జరగకుండా ఆదివాసుల రక్షణ కవచం అయినా పీసా చట్టాన్ని తుంగలో తొక్కి తూట్లు పొడుస్తున్నారని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి చట్టాలకు రక్షణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సిండికేట్ దందా వలన చిన్నాచితక కుటుంబాలు వీధిన పడుతున్నాయని యువకులు తాగి బాధ్యత లేకుండా వ్యవహరిస్తున్నారని దానికి కారణం మద్యం సిండికేట్ వ్యాపారమేనని ఆమె తెలిపారు. విచ్చలవిడిగా మద్యాన్ని బెల్ట్ షాపులు గా చేసి ప్రభుత్వ పాలసీకి విరుద్ధంగా వ్యవహరించడం దారుణమని ఆమె అన్నారు. మద్యం మాఫియాను అరికట్టాలని ప్రశ్నిస్తే బెదిరింపులకు గురి చేస్తున్నారని ఉద్యమకారులను డబ్బులు ఇచ్చి లొంగదీసుకుంటున్నారని ఆమె అన్నారు. అధికారుల అండదండలు రాజకీయ నాయకుల ప్రోత్బలం వ్యవస్థను విచ్ఛిన్నం చేస్తున్నాయని ఇప్పటికైనా మద్యం బెల్ట్ షాపులను రద్దుచేసి లైసెన్స్ దారులే మద్యం ప్రభుత్వ పాలసీకి అనుకూలంగా విక్రయించాలని బినామీల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నమోదు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించాలి

**కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





భద్రాద్రి/ కొత్తగూడెం, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: వ్యర్థాలను సమర్థవంతంగా నిర్వహించడం ద్వారానే మంచి పర్యావరణం, ఆరోగ్యం మరియు ఆర్థిక ప్రయోజనాలు కలుగుతాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.నవభారత్ లోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ను జిల్లా కలెక్టర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కలెక్టర్ విద్యార్థులతో కలిసి పాఠశాల అసెంబ్లీ లో పాల్గొని విద్యార్థులతో పాటుగా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలలో అసంబ్లీ చేయు విధానాన్ని కొనియాడారు. వేస్ట్ మేనేజ్మెంట్ అనేది పర్యావరణం, ఆరోగ్యానికి ఎంతో ముఖ్యమని అన్నారు. వ్యర్థాలను సరైన పద్ధతిలో నిర్వహించకపోతే ఆరోగ్యం, పర్యావరణం పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆయన విద్యార్థులకు తెలిపారు. వ్యర్థాలను సేకరించడం, శుద్ధి చేయడం, పారవేయడం వంటి క్రమబద్ధమైన ప్రక్రియను వేస్ట్ మేనేజ్మెంట్ అంటారని తెలిపారు. ఈ వేస్ట్ మేనేజ్మెంట్ ద్వారా పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ప్రక్రియలను సృష్టించడమే కాకుండా కొత్త ఆదాయ మార్గాలు కూడా పెంపొందించవచ్చు అని తెలిపారు. వంటశాలలోని వ్యర్థాలనుండి కంపోస్ట్ పిట్ ద్వారా సేంద్రీయ ఎరువులను తయారు చేయవచ్చని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అందరూ పాఠశాలలో వ్యర్థాలను సరైన పద్ధతుల్లో నిర్వహించి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించేలా విద్యార్థులకు ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు.కంపోస్ట్ పిట్ లను ఉపయోగించడం వలన పర్యావరణానికి, మొక్కల పెరుగుదలకు, నేల సారవంతానికి ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయి అన్నారు. అదేవిధంగా మట్టి ద్వారా ఇటుకల తయారీ ప్రాధాన్యత , తయారీ గురించి విద్యార్థులకు కలెక్టర్ వివరించారు. పాఠశాల ఆవరణలో ఔషధ మొక్కలు, కూరగాయ మొక్కలను నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు జన్మదినం జరుపుకుంటున్న పిల్లలకు పుస్తకాలు, పెన్నులను బహుకరించారు. రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి కరాటే ఛాంపియన్షిప్ లో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులను కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. పాఠశాల అభివృద్ధికి చేపట్టవలసిన పనులకు సంబంధించి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో కలెక్టర్ వెంట పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, పాఠశాల ప్రిన్సిపల్ మైధిలి, పాఠశాల కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 20 లోపు రోడ్లు , డ్రైన్ పనులు పూర్తి చేయాలి

**.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**టీబీ అనుమానితులలో ప్రతి ఒక్కరికి పకడ్బందీగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి.**

**ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా పటిష్ట కార్యాచరణ**

**రామగుండం నగరంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.**

గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, ఫిబ్రవరి 25: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టిన రోడ్డు, డ్రైయిన్ అభివృద్ధి పనులు మార్చి 20 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద రామగుండం నగరంలోని లక్ష్మీ నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాల్లో 29 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులను, 5 కోట్లతో సింగరేణి ఆఫీస్ నుంచి బస్ డిపో వరకు జరుగుతున్న డ్రైయిన్ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించి, మార్చి 20 లోపు ఈ పనులు పూర్తి



చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం అడ్డగుంటపల్లె లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. అర్బన్ ప్రైమరీ సెంటర్ పరిధిలోని గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు ఎప్పుడు జరుగుతాయో అంచనా వేస్తూ వివరాలు నమోదు చేయాలని, ప్రసవానికి సమీపంలో గల గర్భిణీ స్త్రీలను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెరిగేలా ప్రతిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో టిబి అనుమానితులందరికీ నిర్ధారణ పరీక్షలు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఎన్.సి.డి సర్వే పూర్తి చేసి అభా కార్డులను జనరేట్ చేయాలని అన్నారు.అనంతరం రామగుండం నగర పురపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టీబీ శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఒకేసారి జనం అధికంగా గుమి కూడకుండా, ప్రణాళిక బద్ధంగా అనుమానితులందరికీ పరీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ ఎస్ఈ శివానంద్, ఈఈ రామన్, ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి మణికేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

యదార్థవాది తెలుగు దినపత్రిక

బుధవారం 26-02- 2025

# సుప్రీంకోర్టులో దిల్‌రాజ్‌కు రిలీఫ్

మిస్టర్ పర్‌ఫెక్ట్' కాపీరైట్ కేసు సుదీర్ఘ కాలంగా కొనసాగుతోంది. దర్శకుడు దశరథ్, నిర్మాత దిల్‌రాజు తన నవల 'నా మనసు కోరింది నిన్నే' సినిమాను రూపొందించారని ముమ్మిడి శ్యామల రాణి ఫిర్యాదు చేశారు. సినిమా 2011లో విడుదల కాగా, 2017లో ఫిర్యాదు నమోదు అయింది. శ్యామలారాణి ఫిర్యాదుపై ట్రయల్ కోర్ట్‌లో విచారణ జరిగింది. 2019లో దిల్ రాజు, దశరథ్‌లపై చర్యలు తీసుకోవాలని ట్రయల్ కోర్ట్ ఆదేశించింది. ట్రయల్ కోర్ట్ ఇచ్చిన ఆదేశాలను కొట్టి వేయాలంటూ నిర్మాత దిల్ రాజు, దర్శకుడు దశరథ్‌లు సుప్రీం కోర్ట్‌ను ఆశ్రయించారు. వీరి తరపున ప్రముఖ లాయర్ నిరంజన్ రెడ్డి సుప్రీం కోర్ట్‌లో వాదించారు. సుప్రీం కోర్ట్‌లో దిల్ రాజు, దశరథ్‌కి ఊరట లభించింది. కాపీ రైట్ కేసులో తాత్కాలిక స్టే విధించిన సుప్రీం కోర్టు ధర్మాసనం సీరియస్ వ్యాఖ్యలు చేసినట్లు సమాచారం. ఈ సమస్యను త్వరగా చర్చల ద్వారా పరిష్కరించుకోవడం కోసం ప్రయత్నించాలని, లేదంటే ముందు ముందు మీ పిటీషన్‌దారులు ఇబ్బందుల్లో పడతారని నిరంజన్ రెడ్డితో అన్నారట. కాపీరైట్ చట్టం కింద నమోదు అయిన కేసు కాల పరిమితి ముగిసిన కారణంగా కేసు కొట్టి వేయాలని నిరంజన్ రెడ్డి సుప్రీం ధర్మాసనం ముందు వాదించారని తెలుస్తోంది. సుప్రీం కోర్ట్ ధర్మాసనం మాత్రం ఈ వివాదానికి చర్చల ద్వారా పరిష్కారంకు ప్రయత్నాలు చేయాలని సూచించింది. సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న ఈ వివాదానికి చర్చల ద్వారా పరిష్కారం సాధ్యమేనా అనేది చూడాలి. ప్రభాస్ హీరోగా కాజల్ అగర్వాల్, తాప్సి హీరోయిన్స్‌గా నటించిన 'మిస్టర్ పర్‌ఫెక్ట్' సినిమాను దశరథ్ దర్శకత్వంలో దిల్ రాజు



నిర్మించారు. 2011, ఏప్రిల్ 20న విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్ టాక్ సొంతం చేసుకుంది. సాధారణంగా సినిమా విడుదలైన వెంటనే కాపీరైట్ వివాదం మొదలవుతుంది. కానీ మిస్టర్ పర్‌ఫెక్ట్ విడుదలైన దాదాపు ఏడేళ్లకు శ్యామలారాణి మాదాపూర్ పోలీస్ స్టేషన్‌లో నిర్మాత, దర్శకుడిపై ఫిర్యాదు చేసింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఎన్నో సినిమాలకు కాపీరైట్ వివాదం చుట్టుముట్టిన విషయం తెల్సిందే. అయితే కొన్నాళ్ల తర్వాత చర్చల ద్వారా పరిష్కారం లేదంటే, మరో విధంగా పరిష్కారం చేయడంతో వివాదం సద్దుమణుగుతుంది. కానీ మిస్టర్ పర్‌ఫెక్ట్ సినిమా విడుదల అయ్యి దాదాపుగా 15 ఏళ్లు అవుతున్నా వివాదం కంటిన్యూ అవుతుంది. ప్రస్తుతానికి తాత్కాలిక స్టే లభించినా ముందు ముందు ఎలాంటి పరిస్థితులను నిర్మాత దిల్ రాజు, దర్శకుడు దశరథ్ ఎదుర్కోవాల్సి వస్తుందో అనేది చూడాలి.

# మీడియాను షేక్ చేసిన నాని

## హిట్ దిథర్డ్ కేస్ టీజర్‌తో మెప్పించిన నాని

నేచురల్ స్టార్ నాని పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన 'హిట్: ది థర్డ్ కేస్' టీజర్‌తో ఫ్యాన్స్‌ను మెప్పించడే కాకుండా సోషల్ మీడియాను షేక్ చేశారు. టీజర్ విడుదల తర్వాత సినిమాపై విపరీతమైన బజ్ క్రియేట్ అయింది. విడుదలైన 24 గంటల్లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని రికార్డులు సొంతం చేసుకుంటోంది. ఈ మధ్యనే విడుదలైన విజయ్ దేవరకొండ 'కింగ్ డమ్' టీజర్ యూట్యూబ్ వ్యూస్‌ను 'హిట్ 3' బీట్ చేసింది. విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'కింగ్‌డమ్'. పాన్ ఇండియా స్థాయిలో ఈ చిత్రం విడుదల కానుంది. ఈ సినిమా టీజర్ ఇటీవల విడుదలైంది. ఎన్టీఆర్ చెప్పిన వాయిస్ ఓవర్‌తో మొదలైన ఈ టీజర్ సినిమాపై అంచనాలు పెంచింది. ఇప్పటివరకు దీనికి 15 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. నాని హీరోగా రూపొందుతున్న 'హిట్ 3' టీజర్ ప్రస్తుతం ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. కేవలం 24 గంటల్లోనే 16 మిలియన్లకు పైగా వ్యూస్ సొంతం చేసుకుంది. దీంతో విజయ్ దేవరకొండ రికార్డును నాని బీట్ చేశారంటూ అభిమానులు పోస్టులు



పెడుతున్నారు. నాని హీరోగా రూపొందుతున్న ఈ చిత్రానికి శైలేశ్ కొలను దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో నాని పవర్ ఫుల్ పోలీస్ అధికారి పాత్రలో అర్జున్ సర్కార్‌గా కనిపించనున్నారు. మే 1న ఈ చిత్రం విడుదల కానుంది.

# జపాన్‌కు వెళ్లనున్న దేవర



కొరటాల శివ, ఎన్టీఆర్ కాంబోలో దేవర చిత్రం వచ్చి బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని దక్కించుకుంది. ఇక ఈ చిత్రాన్ని ఇప్పుడు జపాన్ ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. ఈ క్రమంలో జపాన్ మీడియాతో వీడియో మీటింగ్ అరేంజ్ చేశారు. ఇలా జూమ్ మీటింగ్‌లోనే వారితో ముచ్చటించాడు ఎన్టీఆర్. ఇక ప్రస్తుతం ఎన్టీఆర్ దుబాయ్‌లోని పెళ్లి వేడుకల్లో సందడి చేస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత మహేష్ రెడ్డి కొడుకు నితేష్ రెడ్డి, కీర్తి పెళ్లి వేడుకల్లో టాలీవుడ్ టాప్ స్టార్లంతా కూడా సందడి చేస్తున్నారు. చూస్తుంటే ఎన్టీఆర్ అక్కడి నుంచే ఇలా ప్రమోషన్స్‌లో పాల్గొన్నట్టుగా కనిపిస్తోంది. మరి ఎన్టీఆర్ హైదరాబాద్‌లో ఎప్పుడు ల్యాండ్ అవుతాడో చూడాలి. దుబాయ్ నుంచి జపాన్‌కు వెళ్లి అక్కడే ప్రమోషన్స్‌లో సందడి చేస్తాడేమో చూడాలి. ఇక్కడ అయితే ప్రశాంత్ నీల్ ఆల్రెడీ సినిమా షూటింగ్ స్టార్ట్ చేశాడు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఓ భారీ యాక్షన్ సీక్వెన్స్‌ను షూట్ చేస్తున్నట్టుగా కనిపిస్తోంది. గుంపు, లాఠీ ఛార్జ్, పోలీసుల గొడవ సీన్లను ప్రశాంత్ నీల్ ప్లాన్ చేశాడని ఫోటో ద్వారా అర్థం అవుతోంది. ఇక ఎన్టీఆర్ మాత్రం ఇప్పుడు వార్ 2, నీల్ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసుకునే పనిలో పడ్డాడు. ఈ రెండు ప్రాజెక్టుల తరువాత మళ్లీ కొరటాల శివ దేవర 2తో బిజీ అవుతాడని సమాచారం. అంతలోపు ఇతర దర్శకులు కథలు ఏమైనా పట్టుకొస్తే.. కొత్త ప్రాజెక్టుల్ని కూడా ప్రకటిస్తాడేమో చ్షూడాలి. తమిళం నుంచి అయితే వెట్రి మారన్ మన ఎన్టీఆర్‌తో పని చేసేందుకు రెడీగా ఉన్న సంగతి తెలిసిందే.

# మోదీ పిలుపు... రజనీకాంత్, చిరంజీవిని నామినేటెడ్ చేసిన మోహన్‌లాల్





ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఊబకాయంపై పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. ఫిబ్రవరి 24, 2025న మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా.. ఊబకాయం సమస్యను ప్రస్తావించి, దీన్ని ఎదుర్కోవడానికి తక్కువ నూనె వాడాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా, మోహన్‌లాల్‌తో సహా 10 మంది ప్రముఖులను ఈ ఉద్యమంలో భాగం కావాల్సిందిగా నామినేట్ చేశారు. అయితే ప్రధాని మోదీ తనను నామినేట్ చేయడంపై తాజాగా స్పందించారు మోహన్ లాల్. ఊబకాయం సమస్యపై పోరాటానికి నాయకత్వం వహిస్తున్నందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ధన్యవాదాలు. ఇలాంటి ఆలోచనలతోనే ఆరోగ్యకరమైన భారతదేశాన్ని రూపొందించగలం. అధిక నూనె వినియోగాన్ని తగ్గించడం వలన ఊబకాయం నుంచి బయటపడడంతో పాటు సరైన దిశగా ఒక అడుగు ముందుకు వేయవచ్చు. ఈ మిషన్‌లో చేతులు కలిపేందుకు నేనూ 10 మందిని నామినేట్ చేస్తున్నా. అంటూ అగ్ర నటుడు చిరంజీవితో పాటు సూపర్ స్టార్ రజనీకాంత్, దుల్కర్ సల్మాన్, ఉన్ని ముకుందన్, దర్శకుడు ప్రియ దర్శన్, టోవినో థామస్, మేయర్ రవి, మంజు వారియర్, కళ్యాణి ప్రియదర్శన్‌లను నామినేట్ చేశాడు మోహన్ లాల్.

# నేను లింగ వివక్షను ఎదుర్కొన్నా

ప్రముఖ నటి జ్యోతిక గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగుతో పాటు తమిళం హిందీ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో మాస్, ఠాగూర్, షాక్ వంటి సినిమాల్లో నటించి సూపర్ హిట్లు అందుకుంది. తమిళ హీరో సూర్యను ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ భామ ఆ తర్వాత చెన్నైకి షిఫ్ట్ అయ్యింది. అయితే దాదాపు 26 ఏండ్ల తర్వాత మళ్లీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది జ్యోతిక. ఇప్పటికే రాజ్ కుమార్ రావు నటించిన శ్రీకాంత్ సినిమాతో పాటు షైతాన్ సినిమాలో హీరోయిన్‌గా నటించి ప్రశంసలు అందుకుంది. ఇక ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన తాజా వెబ్ సిరీస్ 'డబ్బా కార్టెల్' ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఫిబ్రవరి 28 నుంచి ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది జ్యోతిక. తాజాగా ఒక ప్రమోషన్‌లో మాట్లాడుతూ.. తాను కూడా లింగ వివక్షను ఎదుర్కొన్నట్లు తెలిపింది. లింగ వివక్ష అనేది ప్రస్తుతం రోజువారిలో జరిగే ఒక విషయంగా మారిపోయింది. నేను సూర్యను పెళ్లి చేసుకున్నా కూడా సమాజంలో ఇప్పటికి లింగ వివక్షను ఫేస్ చేస్తూనే ఉన్న. నేను ఎప్పుడైన ఇంటర్వ్యూలలో సూర్యని పెళ్ళి చేసుకున్నందుకు అదృష్టవంతురాలిని అని చెబితే.. ప్రజలు సూర్య చాలా మంచి వాడు అంటారు. అదే విషయంలో సూర్య నన్ను పెళ్లి చేసుకుని అతడు సంతోషంగా ఉన్నాడని చెబితే.. సూర్య ఎంత మంచి వాడు భార్య గురించి ఇంతలా ఆలోచిస్తున్నాడు అంటారు. ఇందులో నేను ఎక్కడ కనిపించను. ఎందుకంటే సమాజం అలా చిత్రీకరిస్తుంది. చివరికి వస్తువుల విషయంలో కూడా మేము లింగ వివక్షను ఎదుర్కొంటాం. నేను ఒక కారు లేదా ఇంకా ఏదైన వస్తువు కొన్నప్పటికి దాని ఫీచర్లు చూడాల్సింది వేరొకరు అనే ధోరణి ఉంది. ఎందుకంటే ఆడవా ళ్లు బాగా నిర్ణయాలు తీసుకోలేరు అనే చిన్నచూపు ఉ ంటుంది. కొన్నిసార్లు అయితే ఇది మా గుర్తింపుకి కూడా సంక్షోభం కలిగించే స్థాయికి చేరుకుంటుందని ఆమె పంచుకుంది.

# తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సిగ్గుచేటు : ప్రీతిజింటా



పార్టీపై బాలీవుడ్ ప్రముఖ నటి ప్రీతి జింటా తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఆమె తీసుకున్న రూ.18 కోట్ల రుణం మాఫీ అయ్యేందుకు నటి తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించిందని కేరళ కాంగ్రెస్ పార్టీ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ చేసిన ఆరోపణలపై నటి తాజాగా స్పందించింది. ఈ మేరకు హస్తం పార్టీపై తీవ్ర స్థాయిలో మండిపడింది. తన సోషల్ మీడియా ఖాతాలను తానే సొంతంగా నిర్వహించుకుంటున్నానని స్పష్టం చేసింది. ఎవరికీ ఇవ్వలేదని తెలిపింది. తన రుణాన్ని ఎవరూ మాఫీ చేయలేదని పేర్కొంది. పదేండ్ల కిందటే బ్యాంకు నుంచి తాను రుణం తీసుకొని తీర్చేశానని స్పష్టం చేసింది. కాంగ్రెస్ పార్టీ చేసిన పోస్ట్ చూసి తాను షాక్ అయ్యానని చెప్పింది. తనపై ఇలా తప్పుడు ప్రచారం చేయడం సిగ్గుచేటని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేసింది. కాగా, సోమవారం కేరళ కాంగ్రెస్ పార్టీ ఎక్స్‌లో ఓ పోస్టు పెట్టింది. నటి ప్రీతి జింటా తన సోషల్ మీడియా ఖాతాలను బీజేపీకి అప్పగించినందుకు న్యూ ఇండియా కో ఆపరేటివ్ బ్యాంక్‌లో ఆమె తీసుకున్న రూ.18 కోట్ల రుణం మాఫీ అయ్యిందని ఆ పోస్ట్‌లో ఆరోపించింది. గత వారం ఆ బ్యాంకును మూసేయడంతో డిపాజిటర్లు రోడ్డున పడ్డారని పేర్కొంది. ఈ మేరకు ఈ పోస్ట్‌కు ప్రీతి జింటా ఫొటోను చూడా జత చేసింది. దీనిపై నటి తాజాగా స్పందించింది.

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022,
RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.